# కాంగ్రెస్ డోర్ టూ డోర్ ప్రచారం

పాలేరు, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రచారం చేస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్రిపోతుల అంజనీ అధ్వర్యంలో బీఆర్ఎస్, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ డోర్ టూ డోర్ ప్రచారం చేశారు. ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ,

కేజీ టూ పీజీ ఉచిత విద్యా, దళిత కుటుంబాలకు 3ఎకరాల భూమి , నిరుద్యోగులకు ఉద్యోగాలు వంటి అన్ని హామీలను తుంగలో తొక్కారనీ ప్రచారం చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగనే ఇంటి నిర్మాణానికి 5లక్షలు, రైతులకు 2లక్షల రుణమాఫీ, మొదటి ఏడాది లే 2లక్షల ఉద్యోగాలు భర్తీ, భూమి లేని నిరుపేదలకు ప్రతి ఏడాది 12 వేల రూపాయలు, 500/- కి గ్యాస్ సిలెండర్ ఇవ్వడం వంటి పథకాలు అమలు చేస్తామని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెగ్రిపోతుల అంజని, పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ పగిడికత్తుల సుదర్శన్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కైలాసపు గోపి, జెగ్రిపోతుల మురిళికృష్ణ, సోమనబోయిన సాయి నవీన్, శ్రీనివాస్, కిన్నెర రమేష్, కిన్నెర రవి, జోలకంటి గోపి, ఉమ్మనేని విజయ్, నందిగామ సిద్దు, పగిడికత్తుల కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

**- మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ నాయకులు మేఘారెడ్డి**

పెబ్బేరు, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మున్సిపాలిటీలోని అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గ నాయకులు మేఘారెడ్డి ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

పట్టణంలోని 2వ వార్డుకు చెందిన డ్యాగ కురుమమ్మ మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మేఘారెడ్డి దహన సంస్కారాల నిమిత్తం మతురాలి కుటుంబానికి గురువారం రూ. 5వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.



కాంగ్రెస్ పార్టీకి చెందిన పట్టణ యూత్ ప్రెసిడెంట్ సాయి గౌడ్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జీ రమేష్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, నరేష్, రాజు మృతురాలి కుటుంబ సభ్యులకు సాయం అందజేశారు.

# తెలంగాణ రాష్ట్రం సంక్షేమ రాజ్యం

**- ఎమ్మెల్యే కందాళ చొరవతో పాలేరు నియోజకవర్గానికి 3 కోట్ల 34 లక్షల చెక్కుల పంపిణీ**
**- కుల వృత్తులను ప్రోత్సహించాలని సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన గొప్ప పథకం బీసీ బంధు**
**- నిరుపేదల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయనిధి - ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి**





పాలేరు, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి చొరవతో బీసీ బంధు, మైనార్టీలకు, సీఎం రిలీఫ్ ఫండ్ ల ద్వారా 3.34 కోట్ల చెక్కులను గురువారం పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి క్యాంపు ఆఫీసు నందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 300 మందికి ఒక్కోక్కరికి లక్ష రూపాయిల చొప్పున మంజూరైన బిసి కుల వృత్తిదారులకు చెక్కులను అందించడం సంతోషంగా ఉందన్నారు. నియోజకవర్గంలో 104 మంది అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నుండి మంజూరైన రూ.34,58,500/- లక్షల రూపాయల సిఎంఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. వివిధ ఆసుపత్రిలో చికిత్సల అనంతరం దరఖాస్తు చేసుకుని మంజూరైన 104 సిఎంఆర్ఎఫ్ చెక్కులకు గాను రూ. 34 లక్షల 58 వేల 500 రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందించారు.

మండలాల వారిగా సిఎంఆర్ఎఫ్ చెక్కుల వివరాలు కూసుమంచి 24 సిఎంఆర్ఎఫ్ చెక్కులకు గాను రూ. 7,81,000/- లక్షల రూపాయలు, నేలకొండపల్లి 25 సిఎంఆర్ఎఫ్ చెక్కులకు గాను రూ. 7,88,500/- లక్షల రూపాయలు, ఖమ్మం రూరల్ 22 సిఎంఆర్ఎఫ్ చెక్కులకు గాను రూ. 5,74,500/- లక్షల రూపాయలు, తిరుమలాయపాలేం 25 సీఎంఆర్ఎఫ్ చెక్కులకు గాను రూ. 7,13,000/- లక్షల రూపాయలు, ఇతర మండలాలవి 8 సీఎంఆర్ఎఫ్ చెక్కులకు గాను రూ. 6,01500/- లక్షల రూపాయలు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ధనలక్ష్మి, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీలు బానోత్ శ్రీనివాస్ నాయక్, బోడా మంగీలాల్, ఉమా, రమ్య, ఆత్మ కమిటీ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, నాలుగు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షం జాడలేదు రైతు కళ్ళలో ఆనందం లేదు

పాలేరు, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): వరుణుడు రైతులపై కక్ష కట్టినట్టు ఉన్నాడు. ఈ ఏడాది వర్షాల రాకా రైతులకు బెంగ పట్టుకుంది, తరువాత వరుసగా ఎడతెరపని వర్షాలు కురవడంతో వరదలు కారణంగా పొలాలు మునిపోయి రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. బారి వర్షాలకు చెరువులు, కుంటలు నిండడంతో రైతుల ముఖంలో చిరునవ్వు కనిపించింది. ఇప్పుడు వర్షాల జాడ లేక రైతు ఆకాశము వైపు చూస్తున్నాడు. గత మూడు వారాలుగా చిన్న వర్షపు చినుకు పడక వరి, పత్తి, మిరప పంటలను వేసిన రైతుకు ఆనందం అవిరైంది. ఇప్పటికే కూసుమంచి మండల పరిధిలోని రైతులు ముమ్మరంగా వరి, పత్తి, మిరప పంటలను వేశారు. ఒకేసారి వర్షం కురవడం ఆగడంతో ప్రతి రోజూ బోరు బావుల మీదా ఆధారపడాల్సి వస్తోంది. బోరు బావుల ద్వారా వరి, పత్తి, మిరప పంటలకు నీరు పారించడం కష్టంగా మారిందనీ, నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడు వర్షా భావ పరిస్థితులు కారణంగా రైతులు వేసిన వరి, పత్తి, మిరప పంటలకు నీరు సరిపోక ఎండే పరిస్థితి దాపురించింది.

ఎండాకాలంలో కొట్టినట్టు ఎండ కొట్టడంతో ఇప్పటికే రైతులు వేసిన వరి, పత్తి, మిరప పంటలకు నీరందక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. మొదట్లో పత్తి విత్తనాలు మొలకెత్తిక రెండవసారి పెట్టాల్సి వచ్చినదని ఇప్పుడు మిరప పంటలకు అదే పరిస్థితి వచ్చిందని రైతులు వాపోతున్నారు. రెండు రోజుల క్రితం వర్షం వచ్చిన అది కూడా జిల్లాలో అక్కడక్కడ కురిసింది. దాదాపుగా పంటలు వేయడం పూర్తి అయ్యాయి. వర్షం జాడ లేక రైతు కళ్ళలో ఆనందం లేదు. మరో వైపు ఎండతో ఉక్కపోతతో జనాలు తట్టుకోలేక పోతున్నారు.

# సీత్లా పండుగలో పాల్గొన్న జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం, ఆగష్టు 17(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల్ మండల పరిధి ఆంబోత్ తండాలో జరిగిన గిరిజన బంజారాల సాంప్రదాయ ప్రత్యేక సీత్లా పండుగలో ముఖ్య అతిథిగా మంచాల మండల జడ్పిటిసి మర్రి నిత్యా నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. తండావాసులు ఆహ్వానం మేరకు విచ్చేసిన జడ్పిటిసి ని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దేవుళ్ళ చల్లని దీవెనలతో పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, తండా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. వ్యవసాయ పంటలకు, పశు వులకు చీడాపీడలు రాకుండా ఉండడం కోసం సకాలంలో వర్షాలు పడి పాడిపంటలతో ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

ప్రతి సంవత్సరం గిరిజన లంబాడీ సోదరీ సోదరీమణులు అందరు కలిసి మెలిసి సీత్లా పండుగను ఘనంగా నిర్వహించుకోవడం చాలా సంతోషకరమన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక సర్పంచ్



రఘునాయక్, ఉపసర్పంచ్ రాజు నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరిలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి హరినాయక్, నాయకులు చందర్, ప్రవీణ్, మోహన్, సిద్దు, కన్నా తండ ప్రజలు తధితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎక్కడ

**- దళితకు మూడు ఎకరాల భూమి హామీ నెరవేర్చాలి**
**-నిరుద్యోగ యువతకి నిరుద్యోగ భృతిఇంకేన్నేళ్లు**
**- హామీలు నెరవేర్చేవరకు బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతాం**
**- జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి**
**- మదనాపురం అధ్యక్షుడు కృష్ణ యాదవ్**





దేవరకద్ర ప్రతినిధి,17 ఆగస్టు(తీన్మార్ న్యూస్): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు దేవరకద్ర నియోజకవర్గం, వనపర్తి జిల్లా, మదనాపురం మండల కేంద్రంలో తెరాస బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చకుండా, ప్రతి హామీలపై ఉద్యమిద్దాం ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం కింద ఇచ్చిన నిధులు ఎక్కడికి పోయినావు అని

జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్ ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితకు మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని కోరారు. అర్హులైన ప్రతి పేదోడికి



కుటుంబాలకి డబల్ బెడ్రూంలు ఇవ్వాలని అన్నారు. రైతులందరికీ నిబంధనల పేరుతో కొంతమందికే రుణమాఫీని చేయడం సరైన పద్ధతి కాదు అందరికీ కూడా రుణమాఫీ చేయాలని సూచించారు. నిరుద్యోగ యువతకి నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఆరోపణలు చేశారు. బీసీ బందు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఇవ్వాలని, దళిత బంధు పథకం కేవలం పార్టీ కార్యకర్తలకే కాకుండా దళిత సోదరుల ప్రతి ఒక్క కుటుంబానికి అందజేయాలని కోరారు. తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇండ్లు లేని నిరుపేదలకు రెండు లక్షల ఇండ్ల కు ఒక్కో ఇంటికి లక్షా తొంబై వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తే ఆ నిధులను పక్కదారి మల్లించిన చరిత్ర కెసిఆర్ ది అని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐటీ సెల్ కో కన్వీనర్ కరికె నితిన్ కుమార్,

మండల ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ యాదవ్, బీజేవైఎం మోర్చా అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్, మండల కార్యవర్గ సభ్యులు శివ, ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి, బూత్ అధ్యక్షుడు మైబు, రాజు అంజన్న, చెట్టుకింద మొయిలన్న, బలరాం, ముని యాదవ్, రాము, శివ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని పండగల మార్చిన ఘనత సీఎం కెసిఆర్ ది

**- రైతు విభాగం గ్రామ శాఖ అధ్యక్షుడు శంకర్**

ఆలేరు, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): వ్యవసాయాన్ని పండగల మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అని బిఆర్ఎస్ రైతు విభాగం కొలనుపాక గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల శంకర్ అన్నారు. గురువారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ

గత ప్రభుత్వాల హాయంలో నీళ్లు లేక పంటలు పండక ఎన్నో ఇబ్బందులు పడ్డామని, రైతుబంధు ద్వారా డబ్బులు. 24 గంటల ఉచిత విద్యుత్, రైతు బీమా, రుణమాఫీ, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతులను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఒక లక్ష వరకు రుణమాఫీ చేయడం రైతాంగమంతా సీఎం కెసిఆర్ కు రుణపడి ఉంటారన్నారు. వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు.



# పద్మజ మెడికల్ షాపులో చోరీ

ఆలేరు, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): ఆలేరు పట్టణ కేంద్రంలో బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు పద్మజ మెడికల్ షాప్ షట్టర్ పగలగొట్టి లోనికి ప్రవేశించి నగదు అపహరించారని మెడికల్ షాప్ యజమాని సరబు సంతోష్ తండ్రి కృష్ణమూర్తి నివాసం ఆలేరు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. యాజమాని ఇచ్చిన పిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ వెంకట శ్రీను దర్యాప్తు విషయాలు ఈ విధంగా ఉన్నట్లు తెలిపారు. ఆలేరు బస్టాండ్ ఎదురుగా గల తన యొక్క పద్మజా మెడికల్ షాప్ లో గుర్తుతెలియని దుండగులు షట్టర్ తాళం పగలగొట్టి షాపులోనికి చొరబడి గల్లా పెట్టెలో గల 95 వేల రూపాయలు నగదును దొంగిలించుకుని వెళ్ళినారు. అంతేకాకుండా తన యొక్క పక్కన షాప్ అయినా సాయి కృష్ణ కమ్యూనికేషన్స్ యొక్క షట్టర్ తాళం పగలగొట్టి చొరబడినారు. కానీ అందులో వారికి ఎటువంటి నగదు దొరకలేదు ఇట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు





చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెంకట శ్రీను తెలిపారు.

# పిల్లలచేత పనిచేయించిన కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేయాలి

**- జిల్లా బాలల సంఘం నాయకులు కొడారి వెంకటేష్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): జిల్లాలోని చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలో గ్యాస్ పైప్ లైన్ల కాంట్రాక్టర్, పసి పిల్లలచేత పనిచేయిస్తున్నాడని, అతని పై కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల సంఘం నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలోని స్థానిక కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ ఇంటి పక్కన వేస్తున్న గ్యాస్ పైప్ లైన్ల పనిలో పిల్లల చేత పనులు చేయిస్తున్నారని ఆయన అన్నారు. పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరం అని తెలిసినా, సదరు కాంట్రాక్టర్ పిల్లలచేత పనిచేయిస్తున్నాడని ఆయన ఆరోపించారు. జిల్లా బాలల రక్షణ అధికారులు,(డిసిపివో), జిల్లా కార్మికశాఖ అధికారులు, (డిఎల్వో) వెంటనే స్పందించి చిన్నపిల్లల హక్కులు కాపాడాలని, కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# మున్సిపాలిటీలలో ప్లాస్టిక్ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోండి

**- ప్లాస్టిక్ నియంత్రణకు టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి రెస్క్యూ చేయాలి**
**- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 17(తీన్మార్ న్యూస్): మున్సిపాలిటీలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు బలోపేతం దిశగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అందరూ మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ లు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతి మున్సిపాలిటీ వారీగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు, హరిత హారం, ప్రాపర్టీ ట్యాక్స్ వసూలు, రోడ్డు విస్తరణ పనులు, పారిశుధ్యం వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీ లో ఎంత మంది అనాధ పిల్లలు ఉన్నారో వివరాలు సేకరించి నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. షాపింగ్ కాంప్లెక్స్ కిరాయిలు, పెండింగ్ బకాయిలు వసూలు ఎంతవరకు చేశారని ప్రశ్నించారు. ప్రాపర్టీ ట్యాక్స్, ఫ్లెక్సీ లు కట్టిన వాటికి ట్యాక్స్ వసూలు చేయాల్సిందిగా ఆదేశించారు. 30 శాతం నిధులు, స్లమ్ ఏరియా, మున్సిపాలిటీలో కొత్తగా చేరిన గ్రామ పంచాయతీలకు కేటాయించి ఖర్చు చేయాలని సూచించారు. 10 శాతం నిధులు గ్రీన్ బడ్జెట్ గా హరిత హారం కార్యక్రమానికి ఖర్చు చేయాలన్నారు. బృహత్ పట్టణ ప్రకృతి వనాలు, పార్కులు ఏర్పాటుకు కృషి చేయాలని తెలిపారు. సేకరించిన చెత్త నుండి తడి పొడి చెత్త



వేరు చేసి సేంద్రియ ఎరువు తయారు చేసి అమ్మల్సిందిగా సూచించారు. సెగ్రిగేషన్ షెడ్ లలో తడి చెత్త నుండి సేంద్రియ ఎరువులు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని మున్సిపాలిటీలో సమీకృత మార్కెట్ లకు అనుమతులు మంజూరు అయినందున నెల రోజుల్లో నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. దోబి ఘాట్ ల నిర్మాణం, వైకుంఠ ధామం లో కనీస సౌకర్యాలు పూర్తి చేయాలని ఆదేశించారు. హరిత హారం లో భాగంగా నిర్దేశించిన లక్ష్యాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమం పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు, అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# మన గుండెను మనం కాపాడుకుందాం

హార్ట్ ఎటాక్ గుండె నొప్పి –ఛె స్ట్‌పెయిన్ ..ఇలా ఏ పేరుతో పిలిచినా ఇవన్నీ ఉన్నపళంగా మనిషి ప్రాణాలు తీసేవే. ఇలాంటిరోగాలతో ఆకస్మికంగా ప్రాణాలు వదలడం అనేది గతంలో అరవై ఏళ్ళు దాటిన వారిలో ఎక్కువగా ఉండేది.ఇప్పుడు ముప్పయి,నలభై ఏళ్ళ వయసుగల యువతీ యువకులు ఈ కారణాలతో ఉన్నట్టుండి కుప్పకూలుతున్నారు.ఇందుకు కారణం ఝురిన జీవన విధానం, ఆహారపు అలవాట్లు,తదితర కారణాలను వైద్యులు చెబుతున్నారు.రెండేళ్ళ క్రితం వచ్చిన కరోనా తర్వాత మన జీవన విధానంలో చాలా మార్పులు తెచ్చింది.ఆహారపు అలవాట్లలో కూడా మార్పులు వచ్చాయి.కరోనా పోయినా ఆ జీవన విధా నం,అలవాట్లు మనల్నివిడిచి పెట్టడం లేదు.దానికి తగినట్టు సామాజిక మాధ్యమాల ప్రభావం వయసుతో నిమిత్తం లేకుండా అందరి మీదా పని చేస్తోంది.ఉదయం లేస్తూనే కాఫీ తాగే అలవాటు మాదిరి బదులు సెల్‌ఫోన్‌ని చేతుల్లోకి తీసుకుని తమకు కావల్సిన ప్రోగ్రామ్‌ల కోసం అన్వేషణ అనేది ప్రబలిపోయింది. మనగుండెను కాపా డుకుందాం అనే నినాదంతో కార్యక్రమాలు వస్తున్నా యంటే గుండెపోటు సమస్య ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అలాగే సస్పెన్స్, థ్రిల్లర్ కథలు, ఇతరకార్యక్రమాల కోసం అన్వేషణ జరపడం నిత్యకృత్యమైంది.గతంలో నిద్ర లేవగానే ఏరోజుకారోజు కార్యక్రమాలను సమీక్ష చేసుకునేవారు.ఈరోజు ఎవరిని కలవాలి?ఏయే ప్రాంతా లకు వెళ్ళాలి? అనే అంశాలపై పునశ్చరణ చేసుకునే వారు.ఇప్పుడు అలాంటివేమీలేవు.సామాజిక మాధ్య మాల్లో చానల్స్‌ని వరుసపెట్టి తిప్పేసి సంచలనాల కోసం ఎదురు చూడటం అలవాటైంది.దీంతో మనిషిలో టెన్షన్ పెరిగి పోతోంది. చదివే వార్తలు, చూసే దృశ్యాలతో బీపీ మరింత పెరిగి పోతూ ఉ ంటుంది.మన పూర్వీకులు అలవాటు చేసిన పద్ధతులకు స్వస్తి చెప్పి ఆధునిక జీవన విధానాన్ని అలవర్చుకున్న తర్వాతనే ఇలాంటి దుస్థితి ఎదురవుతోంది. మన పెద్దలు ఎలాంటి సంచలనాత్మక వార్త, లేదా సమాచారం విన్నా నిండుకుండ తొణకనట్టు గా ఉండేవారు.మంచి,చెడు అనే తేడాలేకుండా అన్ని వార్తలను సమానంగా స్వీకరించడం ద్వారా మనిషి తనను తాను అదుపు చేసుకోవచ్చు. అలాగే, ఆలోచనలు అవధులు దాటుతుండటంవల్ల కూడామనిషిలో ఆందోళనలు పెరుగుతున్నాయి.అందుకే నడుస్తున్న వారు ఉన్నట్టుండి పడిపోవడం,వాహనాలు స్టార్ట్ చేసే వారు కుప్పకూలి పోవడం,బస్సు ఎక్కుతూ పడిపో వడం వంటి సంఘటనలు ఈ మధ్య ఎక్కువ అవుతు న్నాయి. బస్సు డ్రైవర్లకు ఈ మధ్య గుండెపోట్లు తరచూ వస్తున్నాయి. సకాలంలో బస్సును పక్కకుతీసి ఆపుతూ ఉండటం వల్ల ఈ మధ్య కొన్ని ఘోరమైనప్రమాదాలు తప్పిపోయాయి. అలాగే, విమానాల్లో పైలట్లకు ఉన్నపళంగా స్ట్రోక్ రావడంతో కో పైలట్‌లు అప్రమత్తమై ప్రమాదాల నుంచి ప్రయాణీకులను రక్షించిన సంఘటన లున్నాయి. ఇప్పుడు ఉదహరించిన సంఘటనలన్నీ ముప్పయి,నలభై ఏళ్ళ వయసు గల విషయంలోచోటు చేసుకున్నవే.దీనికి కారణాలపై నలుగురూ,నాలుగు రకాలుగా చెప్పుకోవడాన్ని చూస్తున్నాం. ఇప్పుడు తిండి అలాంటిది,ఇప్పుడు వడ్ల,పప్పు ధాన్యాలు కృత్రిమ ఎరువులతో పండిస్తున్నారు.వాటిలో జీవం ఏముం టుంది?అందుకే చిన్న వయసు వారు కూడా పడిపోతు న్నారంటూ పాత కాలం వారు విశ్లేషణలు ఇస్తుంటారు. పోషకాహార లోపం వల్లనే ఇలాంటి ఘటనలు సంభవిస్తు న్నాయని వైద్యులు పేర్కొంటూ ఉంటారు.మనం తీసుకునే ఆహారంలో పోషకాహారాలెన్ని ఉ న్నాయో తూకం వేసుకుని సరిచూసుకునేవారెందరు ? అలా చూసుకోవడానికి ఎవరికైనా వ్యవధి ఎక్కడుంది? ఉద యం లేచింది మొదలు రాత్రి పడుక్కునే వరకూ పరుగుతోనే జీవితం.ఆధునిక ప్రపంచంలో పెరిగిన పోటీ అందుకు కారణం.ఎంత పరుగు తీసినా సమ యానికి ఆఫీసుకు చేరుకోగలమా? లేదా అనే టెన్షన్ మనిషిలో పెరుగుతూ ఉ ండటం వల్ల ఉన్నపళంగా గుండె ఆగిపోవడం వంటి దుర్ఘటనలు చోటు చేసుకుం టున్నాయి. టెలివిజన్ చానల్స్‌లో మనుషుల్లో ఆరోగ్య స్పృహ పెంచేందుకు వివిధ కార్యక్రమాలను రోజూ ప్రసారం చేస్తుంటారు.తాము ఆరోగ్యంగా ఉన్నామనీ, అవి తమకు అవసరంలేదని యువత చానల్స్ తిప్పేస్తూ ఉ ంటారు. ఆ కార్యక్రమాల్లో కూరగాయలు, మాంసం, తదితర ఆహార పదార్థాల్లో ఏయే విటమిన్లు ఉన్నాయో, వాటి ఉ పయోగాలేమిటో విడమర్చి చెబుతూ ఉంటారు. ఆ కార్యక్రమాల్లో పాల్గొనేది అనుభవం ఉన్న వైద్యలే కానీ, వారు చెప్పే విషయాలను నోట్ చేసుకుని ఆ యా విట మిన్లు గల ఆహార పదార్థాలను మాత్రమే సేవిం చాలన్న నిర్ణయం తీసుకున్నా, ఒకటి రెండు రోజులు ఆ పద్ధతులను పాటించి,మళ్ళీ మామూలు ధోరణిలో మనిషి జీవనం సాగుతున్నప్పుడు ఆరోగ్య సూత్రాలు ఎన్ని విన్నా ఏమిటి ప్రయోజనం? కరోనా తగ్గినా దాని ప్రభావం కారణంగానే ఉ న్నపళంగా మనుషుల్లో అలసట,తలతిరిగి పడిపోవడం వంటివి రావడానికి కారణమన్న వాదనలో అసత్యం లేకపోవచ్చు.మన చుట్టూ ఉన్న వాతావరణ ప్రభావం కూడా మన ఆరోగ్యంపై పని చేస్తూ ఉంటుంది. ఉన్నపళంగా గుండెపోటు వస్తే కార్డ యాక్ రిసిటేషన్ (సీపీఆర్) ద్వారా మనిషిని కాపాడవచ్చని ఇటీవల పలు సంఘటనల ద్వారా రుజువు అయింది. వాకింగ్‌కి వెళ్ళినా, వ్యాహ్యాళికి వెళ్ళినా అనవసర విషయాల గురించి ఆలోచించడం వల్ల దాని ప్రభావం గుండెపై పని చేస్తుందని వైద్యులు చెబుతున్నారు. మంచి గాలి,మంచి వాతావ రణం, ఆందోళనలకు దూరంగా ఉండేందుకు ప్రయత్నించడం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్న పెద్దల మాట చద్ది మూట.

# చనిపోయిన నిరుపేద రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన దండెం రాంరెడ్డి

### – ట్రస్టు ద్వారా రూ.10,000/- ఆర్థిక సహాయం అందజేత

ఇబ్రహీంపట్నం, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): చనిపోయిన నిరుపేద కుటుంబానికి టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు దండెం రాంరెడ్డి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, అబ్దుల్లాపూర్ మేట్ మండలం, గౌరెల్లి గ్రామానికి చెందిన నీరుడి రాములు(60) 10 రోజుల క్రితం గుండెపోటుతో మరణించగా, వారిది నిరుపేద కుటుంబం కావడంతో, ఆ కుటుంబం పడుతున్న ఇబ్బందులు చూసి స్థానికులు ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వాహక సభ్యులు దండెం రాంరెడ్డి సహాయం కోసం సంప్రదించగా, ఆ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న దండెం రాంరెడ్డి మానవతా దృక్పథం తో వెంటనే స్పందించి గురువారం రోజు వారి నివాసం వద్దకు వెళ్ళి తన ట్రస్టు ద్వారా రూ.10,000/- ఆర్థిక సహాయం అందజేసారు.



అదేవిధంగా మునుముందు ఆ కుటుంబానికి ఎటువంటి ఇబ్బందులు ఉన్న అండదండగా ఉంటానని వారికి ధైర్యం చెప్పరు. ఈ యొక్క కార్యక్రమంలో గ్యార బసవరాజ్, గ్యార రాజు, విఠల్ కుమార్, బాల్ రాజ్, కృష్ణ, జంగయ్య, గ్యార బాలరాజు, జీవన్, నీరుడి జంగయ్య, నీరుడి గణేష్, నీరుడి పరమేష్, నీరుడి రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సౌండ్ శ్రీను, భువనగిరి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి నర్సింగ్, వెంకట్ రావు, మనీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 19 న జరిగే మహా ధర్నా ను విజయవంతం చేయండి

### – రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్



యాచారం, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): యాచారం మండలం బిజెపి పార్టీ కార్యాలయం లో బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశము లో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రిపల్లి అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాల నుండి అన్ని విధాలుగా ప్రజలను మోసం చేస్తుందని డబల్ బెడ్ రూమ్ లు అన్నాడు ఊసే లేదు, దళితబందు, బీసీ బందు కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చుకుంటూ ధరణి తో ప్రజలు ఇబ్బంది పెడుతున్నాడని, రేషన్ కార్డులు పించన్ల హామీలు ఇవ్వన్నీ కూడా ఉ ట్టి మాటలలాగానే ఉన్నాయన్నారు. వీటి గురించి ఆగస్టు 19 వ తేదీన యాచారం మండల కేంద్రంలో జరిగే మహాధర్నా లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యలన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో నాగిని యాదయ్య, గోగికర్ రమేష్, గొల్ల పల్లి జంగయ్య గౌడ్, బూర యాదయ్య, గొల్లపల్లి శ్రీధర్ గౌడ్, పుప్పాల శాంతి కుమార్, నక్క శ్రీనివాస్ యాదవ్, ఉపసర్పంచ్ పల్లపు నరేష్,నారి మల్ల రమేష్, దొంతగోని నరేందర్, నడుకుడి కృష్ణ, పత్తి రాజు, నాగిని కుమార్, విష్ణు రెడ్డి, సాటు మల్లేష్, సంగేమ్ శ్రీనాథ్, పల్లపు రవీందర్, జపాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ బిఆర్ఎస్ దే అధికారం

### – రాజాపేట లో ఘనంగా ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి జన్మదిన సంబరాలు

రాజాపేట, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): తెలంగాణలో మూడోసారి మళ్లీ బిఆర్ఎస్ పార్టీనే అధికారం చేపడు తుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు బుధవారం ప్రభుత్వ విప్ జన్మదినం పురస్కరించు కొని రాజాపేట మండల కేంద్రంలో డి.జె సౌండ్ లు డప్పు చప్పుళ్ళు మధ్య టపాసులు పేలుస్తూ బతుకమ్మలు, కోలాటాల నృత్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. గాంధీ చౌరస్తా వద్ద ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మీనాక్షి ఫంక్షన్ హాల్ భారీ కేక్ ను కట్ చేశారు.









పలువురు నాయకులు పూల బొకేలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మ డివిజన్ చైర్మన్ మేక వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదానం కార్యక్రమం నిర్వహించారు. జన్మదిన వేడుకల కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివ చ్చిన బిఆర్ఎస్ కుటుంబ సభ్యులను ఉద్దేశించి ప్రభుత్వ విప్ మాట్లాడు తూ నన్ను రెండుసార్లు ప్రజా ప్రతినిధిగా ఎన్నుకున్న ఆలేరు నియోజక వర్గం ప్రజానీకానికి జీవితాంతం రుణపడి ఉంటామని చెప్పారు. జన్మదిన వేడుకలకు ఇంత పెద్ద ఎత్తున తరలివచ్చిన బిఆర్ఎస్ కుటుం బసభ్యులకు అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమ ంలో మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, జెడ్పీటీసీ చామకూర గోపాల్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ సంధిలా భాస్కర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్లు గొల్లపల్లి రామిరెడ్డి, చింతల పూరి వెంకటరామిరెడ్డి, అర్కాల గాల్ రెడ్డి, నియోజకవర్గ యువజన నాయకులు పల్లెసంతోష్ గౌడ్,మండలఎస్సీసెల్‌నాయకులు ఎర్ర గోగుల జస్వంత్, కరాటే బాలు, సర్పంచులు ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, గుంటి మధుసూ దన్ రెడ్డి,కర్ల కరుణాకర్ రెడ్డి, బూర్గు భాగ్య నర్సిరెడ్డి, ధర్మేందర్ సింగ్, గోపాల్ రెడ్డి, జూకంటి మమతా బాలస్వామి, ఉప సర్పంచులు బూత్కూర్ నర్సింహారెడ్డి, పల్లె ప్రవీణ్, ఎంపీటీసీలు రాపోలు కవిత తిరుపతిరెడ్డి, లేగల శ్రీలత, బేడీదా వీరేశం, గౌటే లక్ష్మణ్, మాజీ సర్పంచ్ రామిళ్ళ నరేందర్, కటికం స్వామి సీనియర్ నాయకులు జిల్లా బిక్షపతి గౌడ్, సట్టు తిరుమలేష్ బొంగోని ఉప్పలయ్య, మోత్కుపల్లి రవి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, రేగు సిద్ధులు, మైనార్టీ నాయకులు ఎండి కరీం, ఎర్ర గోగుల రాజు, గజ్జల రాజు,పార్టీ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమెన్స్ జూనియర్ కాలేజీలో అదనపు గదులు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలి

### – ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు సంగీత
### – ఖమ్మం అర్బన్ ఎమ్మార్వో కి వినతి

ఖమ్మం జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఖమ్మం అర్బన్ ఎమ్మార్వో కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యురాలు సంగీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను మాటలు చెప్పి మోసపుచ్చుతోందని పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్లను రియంబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలలో చదువుకునేటువంటి విద్యార్థులకు తక్షణమే అందించాలని గురుకులాలు కేజీబీవీలలో చదివే విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించాలని పెండింగ్లో ఉన్నటువంటి మధ్యాహ్న భోజన బిల్లులను తక్షణమే అందించి మధ్యాహ్న భోజనానికి నిధులను పెంచాలని, ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం ఏర్పాటు చేయాలని, కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడీని అరికట్టాలని మన ఊరు మనబడి మన బస్తి మనబడి పథకాన్ని అన్ని



పాఠశాలకు వర్తింపజేయాలని, పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేసి కాస్మోటిక్ చార్జీలను పెంచాలని అటువంటి సంక్షేమ హాస్టళ్లకు మౌలిక సదుపాయాలను కల్పించాలని, పలు విద్యారంగా సమస్యలు పరిష్కారం కోసం ఎమ్మార్వో కి వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు స్రవంతి, ఉదయశ్రీ వెంకటలక్ష్మి, స్రవంతి, శిరీష, నిఖిత, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ పరిశీలకుడు శ్రీనివాసును కలిసిన మహేష్



ఆలేరు, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): భువనగిరి పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన భువనగిరి పార్లమెంట్ పరిశీలకుడు శ్రీనివాస్ ను గురువారం ఆలేరు మండలం, కొలనుపాక యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండపల్లి మహేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మానే మాట్లాడుతూ మహేష్ తో మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిరబోయిన మధు, అధిక సంఖ్యలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# రామన్నపేట మండల బీఎస్పీ పార్టీ మహిళా కన్వీనర్ గా కక్కిరేణి శిరీష



రామన్నపేట, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): మండల బిఎస్పి పార్టీ మహిళా కన్వీనర్ గా ఎన్నారం గ్రామానికి చెందిన కక్కిరేణి శిరీష ను రాష్ట్ర మహిళా కన్వీనర్ నర్రా నిర్మల ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కక్కిరేణి శిరీష మాట్లాడుతూ రామన్నపేట మండలంలో మహిళలు ఎంతో వెనుకబడి ఉ న్నారని, వారికోసం కష్టపడి పని చేస్తానని ఆమె అన్నారు. మహిళలను గుర్తింపు తెచ్చేవిదంగా బిఎస్పీ పార్టీ కీలకమైన పోస్టులు ఇస్తున్నారని అన్నారు. బహుజన సమాజ్ పార్టీలో మహిళా కన్వీనర్ గా పనిచేయడం నాకెంతో ఆనందంగా ఉందని, పార్టీ అధినేత మాయావతిని స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ఎంతో చైతన్యవంతులు అవుతున్నారన్నారు. భవిష్యత్ కార్యాచరణలో మహిళలు ముందుకు తీసుకెళ్లడమే నా బాధ్యతగా నిర్వహిస్తారని ఆమె అన్నారు. మహిళలను గుర్తించి కీలకమైన స్థానంను కల్పించడంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కి ఆ విలువలు దక్కుతాయన్నారు.

# అర్హత ఉన్న ప్రతి బీసీలకు లక్ష రూపాయలు సాయం చేయాలి

### – టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు



పాలేరు, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): ఎన్నికల ముందు ఆర్భాటంగా ప్రకటించిన బిసిలకు లక్ష రూపాయలు సాయం అర్హులందరికీ అందించాలని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బీసీ లకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం అనేసరికి అనేక ఇబ్బందులు పడి దరఖాస్తు చేసి ఉన్నారు. అర్హత ఉన్న ప్రతి బిసి సాయం చేయాలి అన్నారు. పాలేరు నియోజకవర్గంలో బీసీ లు ఎంత మంది దరఖాస్తు చేశారో ఎవరికి ఇచ్చారో అధికారులు లిస్ట్ విడుదల చేయాలి. అధికార పార్టీ కి అనుకూలమైన వారికి ఇచ్చి, అర్హత ఉన్న వారికి ఇవ్వక పోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# షేక్ బాబు నివాళు లర్పించిన ఎమ్మెల్యే కందాల



పాలేరు, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండలం, చౌటపల్లి గ్రామానికి చెందిన షేక్ బాబు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి షేక్ బాబు కి నివాళులర్పించారు.

ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. వారి వెంట డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, ప్రధాన కార్యదర్శి ఎండీ ఆసిఫ్ పాషా, బీసీ నాయకుడు నూకల మల్లయ్య, తదితరులు ఉన్నారు.

# ఐషు హైలెట్.....



రాజాపేట, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్):మండల కేంద్రంలో ప్రభుత్వ విప్‌గొంగిడి సునీత మహే ందర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని బుధవా రం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రభుత్వ విప్ తో పాటు తన మనమరాలు ఐషు సైతం ప్రచార రథం పై నిలబడి బిఆర్ఎస్ నాయకులకు దారిన వెళ్తున్న ప్రజానీకానికి చిన్ని చిన్ని మాటలతో హాయ్ అంటూ అభివా దం చేస్తూ చిన్నారి ఐషు ఈ కార్యక్రమానికి హైలెట్ గా నిలిచి అందరినీ ఆకట్టుకుంది. తిరిగి ప్రతి ఒక్కరు హాయ్ రా చిన్ని అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ వెళ్లారు.

# బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి మంత్రంతో అవినీతికి పాల్పడుతుంది

- రాసున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున వనపర్తి నియోజకవర్గం నుంచి పోటీలో ఉంటా
- యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం
- యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): వనపర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున నేనే బరిలో ఉంటా కాంగ్రెస్ యువజన సంఘం అధ్యక్షులు శివసేన రెడ్డి రాసున్న ఎన్నికల్లో తాను కాంగ్రెస్ పార్టీ తరపున వనపర్తి నియోజకవర్గం నుంచి పోటీలో ఉంటానని కాంగ్రెస్ రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు శివసేన రెడ్డి స్పష్టం చేశారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగస్టు 9 యూత్ ఫార్మేషన్ డేను పురస్కరించుకొని వనపర్తి నియోజకవర్గంలో ఈ నెల 18వ తేదీ సాయంత్రం నుంచి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టామని ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏమేం చేస్తామన్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తామని నిరుపేదలకు 500 సిలిండర్ పంపిణీ కార్యక్రమాన్ని ఇప్పటికే రాజస్థాన్ రాష్ట్రంలో కొనసాగుతుందని కర్ణాటకలో మహిళలకు ఉచిత బస్ రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ఇదే క్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి మరిచిన హామీలైన నిరుద్యోగ భృతి ఉద్యోగ కల్పన లాంటి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. నేడు బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి మంత్రంతో అవినీతికి పాల్పడుతుందని ఆయన విమర్శించారు. వనపర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం కమిటీలను ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఏదేమైనా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయానికి అందరం కట్టుబడి ఉంటామని రాహుల్ గాంధీ అజెండానే అందరి అజెండాగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు శంకర్ ప్రసాద్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, యువజన సంఘం నాయకులు చంద్రమౌళి, వాల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఎమ్మెల్యే సునీత కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గట్టు నిఖిల్



ఆలేరు, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): ఆలేరు ఎమ్మెల్యే & ప్రభుత్వ విప్ శ్రీమతి గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి ని హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గట్టు తేజస్వి నిఖిల్ కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవిందర్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు రాజనర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మోతీరం నాయక్, బుసాని వెంకటేశం, మాజీ సర్పంచ్ హరి నాయక్, ఉపసర్పంచ్ సీత రాజు, చిన్నలక్ష్మపూర్ సర్పంచ్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్వి జనరల్ సెక్రెటరీ గుళ్ళని వెంకటేష్, వార్డుమెంబర్ పగిడిపల్లి నరేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన పాపట్ల నరహరి



యాదగిరి గుట్ట టౌన్, ఆగష్టు 17(తీన్మార్ న్యూస్): యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని మూడవ వార్డులో పెద్దగొల్ల వల్లాల రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే బీఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి మృతురాలి కుటుంబాన్ని ఇంటికి వెళ్లి పరామర్శించి రూ.5,000/- ఆర్థిక సహాయన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మూడవ వార్డు అధ్యక్షులు ఆకుల బాల నరసింహ యాదవ్, బిఆర్ఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ యాదవ్, రాసాల సత్తయ్య, ఆకుల యాదగిరి, ఆవుల బాలయ్య, వల్లాల ఆంజనేయులు, మోత్కుపల్లి బిక్షపతి, ఎముడల వెంకటేష్, ఆకుల వెంకటయ్య, ఆకుల బాలయ్య యాదవ్, తదితరులు ఉన్నారు.

# బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిక



రాజాపేట, ఆగస్టు 17(తీన్మార్ న్యూస్): మండల కేంద్రానికి చెందిన బిజెపి యువజన నాయకులు రేగు అనిల్ మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనను పార్టీలోకి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బిఆర్ఎస్ నాయకులు, సంధిల భాస్కర్ గౌడ్, రేగు సిద్ధులు, బిడిద వీరేశం, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థలాల క్రమబద్ధీకరణకు మరో అవకాశం




గద్వాల :ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్న వారికి జీవో నెం.58, 59 కింద క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం మరోసారి అవ కాశం కల్పించింది. ఈ మేరకుసీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ప్రభుత్వానికి ఆదాయం సమకూరడంతోపాటు అర్హులైన పేదలు ఆయా స్థలాలు క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం దక్కుతుంది. క్షేత్రస్థాయిలో సరైన ప్రచారం జరగకపోవడంతో తక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయనే వాదనలున్నాయి. మరోవైపు తాము ఆక్రమించుకున్న స్థలం బహిర్గతం అవుతుందనే ఉద్దేశంతో దరఖాస్తులు చేసుకోవడానికి ఇష్టపడనివారు కొందరైతే, ఆక్రమించుకున్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందనే భయంతో మరి కొంత మంది దరఖాస్తులు చేసుకోలేదని అప్పట్లోనే రెవెన్యూవర్గాలు అభిప్రాయపడ్డాయి. గతంలో ఇలా.. : జీవో నెం.58, 59 కింద క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకునేందుకు 2022 మార్చి 31 వరకు అవకాశం కల్పించారు. ఉమ్మడి జిల్లాలో జీవో నెం. 58 కింద 2,820 దరఖాస్తులు వచ్చాయి. జీవో నెం.59 కింద మహబూబ్‌నగర్‌లో 90, గద్వాలలో 104 దరఖాస్తులు వచ్చాయి. మిగిలిన జిల్లాలో దరఖాస్తులపై స్పష్టత రావడం లేదు. దరఖాస్తుదారు వివరాలతో గత జులైలో ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక అందిం చాయి. ఇందులో జీవో నెం.58 కింద మాత్రమే అధికారులు అర్హులను గుర్తించారు. జీవో నెం.59 కింద 90 శాతం దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. గద్వాల జిల్లాలో ఈ జీవో కింద వచ్చిన 103 దరఖాస్తుల్లో ఒక్కదాన్ని కూడా అధికారులు పరిగణనలోకి తీసుకోలేదు. గత జులైలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించారు. 2015లో జారీ చేసిన జీవో నెం. 58, 59 సక్రమంగా అమలు కాలేదని విమర్శల నేప థ్యంలో ప్రభుత్వం తాజాగా 2022 ఫిబ్రవరిలో జీవో నెం. 58, 59లకు అనుబంధంగా జీవో నెం. 14ను జారీ చేసింది. దీని ప్రకారం 2014 జూన్ 2వ తేదీ కంటే ముందు ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు ఉన్నట్లు ఆధారాలు సమర్పించిన వారి స్థలాలను క్రమబద్ధీకరణ చేస్తారు. 125 చదరపు గజాల స్థలం వరకు ఎలాంటి రుం వసూలు చేయకుండా ప్రభుత్వమే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయిస్తుంది. 125 చదరపు గజాల కంటే ఎక్కువగా ఉంటే స్థానికంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం ధరలు చెల్లిస్తే క్రమబద్దీరకరణ పూర్తి చేసి రిజిస్ట్రేషన్ చేసి ఇస్తారు. రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం మేరకు క్రమబద్దీరకరణకు మరో అవకాశం కల్పించారు. క్రమబద్ధీకరణకు గడు వు, మార్గదర్శకాలు విడుదలయ్యేంత వరకు స్పష్టత రాదు. అన్ని జిల్లాలో దరఖాస్తులు పెరిగే అవకాశాలు ఉంటాయి.

# గృహలక్ష్మిపైనే ఆశలు



నాగర్‌కర్నూల్, గద్వాల:ప్రతీ నియోజకవర్గానికి గృహలక్ష్మి పథకం కింద 3 వేల యూనిట్లు (ఇళ్లు) ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో లబ్ధిదారుల్లో ఆశలు చిగురించాయి. అర్హులకు సొమ్ము మూడు విడతల్లో ఇవ్వనున్నారు. ఉమ్మడి జిల్లాలోని 12 నియోజకవర్గాల పరిధిలో 36 వేల యూనిట్లు రానున్నాయి. ఇందుకు రూ.1,080 కోట్లు అవసరం అవుతాయి. ఇప్పటికే అన్ని జిల్లాల్లో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నా.. లబ్ధిదారుల ఎంపిక కొలిక్కి రాలేదు. దీంతో గృహలక్ష్మిపైనే ఆశలు పెట్టుకున్నారు. ఈ పథకంలో నియోజకవర్గానికి 3 వేల చొప్పున ఇళ్లు ఇస్తామని ప్రకటించినా.. క్షేత్ర స్థాయిలో లబ్ధిదారుల సంఖ్య విపరితంగా పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం హౌజింగ్ శాఖను జిల్లాల్లో ఎత్తివేశారు. ఉమ్మడి జిల్లా కేంద్రంలో మాత్రమే హౌజింగ్ డీఎం కార్యాలయం ఉంది. రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణాలు పంచాయతీరాజ్, రహదారులు, భవనాల శాఖలకు అప్పజెప్పి పనులు చేయిస్తున్నారు. గృహ లక్ష్మి పథకం అమలును గృహ నిర్మాణశాఖ పరిశీలిస్తుందా.. లేక రెండు పడక గదుల ఇళ్లు నిర్మిస్తున్న రహదారులు, భవనాల శాఖ ద్వారా పర్యవే క్షణ ఉంటుందా అన్నదానిపై స్పష్టత రాలేదు. 3 లక్షల ఇళ్లకు మాఫీ వర్తింపు.. : ప్రభుత్వ తాజా ప్రకటనతో ఉమ్మడి జిల్లాలో పేదల ఇళ్ల నిర్మాణానికి తీసుకున్న రుణాలు మొత్తం మాఫీ అవనున్నాయి. గత ప్రభుత్వాల హయాంలో ఇందిరమ్మ ఇళ్లు, రూరల్ పర్మినెంట్ హౌజ్ (ఆర్‌పీహెచ్), అర్బన్ పర్మినెంట్ హౌజ్ (యూపీహెచ్) తదితర పథకాల కింద ఇళ్ల నిర్మాణాలకు రుణాలు ఇచ్చారు. పేదలు వాటిని కట్టకపోవడంతో అప్పులు పేరుకుపోయాయి. ఉమ్మడి జిల్లాలో 3.10 లక్షల ఇళ్లకు సంబంధించి రూ.141 కోట్లు రుణాలు ఉన్నాయి. ఒక్కో ఇంటికి రూ. 20వేల నుంచి రూ.40వేల వరకు రుణాలు ఇచ్చారు. రుణాలు తీసుకున్న వారిలో పది శాతం మంది లబ్ధిదారులు కూడా నిర్మాణాలు చేసుకోలేదు. ఆ రుణాలన్నీ దాదాపు మాఫీ అయినట్లే. వారందరికీ మాఫీ ధ్రువ పత్రాలను ఇచ్చే అవకాశం ఉంది. దరఖాస్తులు 15 వేలకుపైనే.. : ఉమ్మడి జిల్లాలో ఇళ్లు కావాలని దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులు పదిహేను వేలకు పైనే ఉన్నారు. వీరందరు ప్రజావాణి, హౌజింగ్ శాఖ, పంచాయతీరాజ్ శాఖల వద్ద దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను ఆయా శాఖల వారు విచారణ చేయాలని ఆయా మండలాల తహసీల్దార్లకు పంపించారు. ఇప్పు డు వాటిని పరిగణనలోకి తీసుకుంటారా, లేదా అనే అంశంపై స్పష్టత లేకున్నా.. కొత్తగా దరఖాస్తులు తీసుకునే అవకాశం ఉంది. ఒక్కో గ్రామంలో ఇల్లు లేని పేదలు 50 నుంచి నాలుగు వందల వరకు ఉన్నారు. ఉమ్మడి కుటుంబాల నుంచి వేరుపడిన వారు ప్రభుత్వం ఇచ్చే ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారు. ఒక్కో నియోజకవర్గంలో వేల సంఖ్యలోనే దరఖాస్తులు వెల్లువెత్తే అవకాశాలున్నాయి. విధి, విధానాలు, నిబంధనలపై మార్గదర్శకాలు విడుదల కావాల్సి ఉంది. స్థలాల లభ్యతపై ఆదేశాలు.. : ప్రభుత్వం ఇంతవరకు పట్టణాలు, మండలాలు, గ్రామాల్లో ఇళ్ల నిర్మాణాల కోసం ఎన్ని ఎకరాలు సేకరించారు.? వాటిలో ఎంత మంది ఇళ్లను నిర్మించుకున్నారు.? ఎన్ని ఖాళీ స్థలాలున్నాయి. వంటివాటిపై లెక్కలు తేల్చాలని ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. కలెక్టర్లు ఆర్డీవోలకు ఆదేశాలు ఇచ్చారు. దీంతో గ్రామాల్లో కార్యదర్శుల నుంచి మండల స్థాయి రెవెన్యూ అధికారులు లెక్కలు తేల్చే పనిలో నిమగ్నమయ్యారు.

# జలాశయం.. ప్రాణాలకు లేదు అభయం




ములుగు: కొండపోచమ్మ జలాశయం కట్టపై కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు లేకపోవడంతో ఎన్నో అఘాయిత్యాలు జరుగుతున్నాయి. అమాయకుల ప్రాణాలు నీటిలో కలిసిపోతున్నాయి. స్నానాలు చేసేందుకు వెళ్లి కొందరు చేపల వేట కోసం వెళ్లి మరికొందరు మునిగి మృత్యువాత పడుతున్నారు. రాత్రి సమయాల్లో కట్టపై మద్యం తాగి అక్కడే హత్య చేసి జలాశయం నీటిలో పడేసిన ఘటనలు చోటుచేసుకున్నాయి. పటిష్ఠమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పన్రజలు కోరుతున్నారు. ఇందుకు నిఘా కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఉన్నచోట సరిచేయాలని చెబుతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా సిద్దిపేట జిల్లాలో ముఖ్యమంత్రి కేసీఆర్ మర్కూక్ మండలం పాములపర్తి శివారులో 15 టీఎంసీల నీటి సామర్థ్యంతో కొండపోచమ్మ జలాశయాన్ని నిర్మించారు. రాష్ట్ర రాజధాని జంట నగరాలకు ఈ జలాశయం అత్యంత చేరువలో ఉండటంతో సెలవు రోజులు, ఆదివారం వచ్చిందంటే అధిక సంఖ్యలో పర్యాటకులు వీక్షించేందుకు ఇక్కడికి వస్తున్నారు. పర్యటనకు వచ్చినవారు గోదావరి జలాలను తాకాలనే కుతూహలంతో కట్ట పైనుంచి నీటిలోకి దిగుతున్నారు. అనేక సందర్భాల్లో పోలీసులు నీటి వద్దకు వెళ్లే పర్యాటకులను హెచ్చరించారు. పోలీసులు లేని సమయంలో మళ్లీ దిగుతున్నారు. స్నానాలు చేస్తున్నారు. ఈత కొడుతున్నారు. ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని హత్య చేసి జలాశయంలో పడేశారు. కట్టపై స్తంభాలకున్న సీసీ కెమెరాలు పని చేయలేదు. సీసీ కెమెరా నిఘా పని చేయకపోవడంతో నిందితులు తమ ఘాతుకాన్ని యథేచ్ఛగా చేయగలిగారని స్థానికులు వాపోతున్నారు. లేకుంటే కట్ట పైకి రావడానికి భయపడేవారని చెబుతున్నారు. పర్యాటకుల సంఖ్య పెరుగుతోందని భావించి అధికారులు పటిష్ఠమైన ఏర్పాట్లు చేశారు. 16 కిలోమీటర్ల దూరం విస్తరించి ఉన్న జలాశయం కట్ట చుట్టూ 121 నిఘా కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటిని మర్కూక్ ఠాణాకు అనుసంధానించారు. కట్ట పైకి వచ్చిన వారిని పోలీసులు నిశితంగా గమనించేవారు. ఏడాది పాటు సక్రమంగా పని చేసినా అనంతరం దృశ్యాలు నమోదు చేయడం లేదు. కొందరు దుండగులు వాటిని పగులగొట్టారు. మరికొన్ని మరమ్మతులకు గురయ్యాయి. జల్సాలకు, అసాంఘిక కార్యకలాపాలకు కట్ట పైకి వస్తుండటంతో స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ జలాశయం వద్ద పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రమాదాలు జరగకుండా కట్ట చుట్టూ మూడు మీటర్ల ఎత్తుతో కంచె వేస్తే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. నిఘా కెమెరాలు పని చేసేలా చూడాలని కోరుతున్నారు. కొండపోచమ్మ జలాశయం కట్టపై ఏర్పాటు చేసిన నిఘా కెమెరాలు కొన్ని చోట్ల పని చేయటం లేదు. కట్ట మరమ్మతులు చేసేటపుడు కొన్ని చోట్ల వైర్లు తెగిపోయాయి. వెంటనే చర్యలు తీసుకుని నిఘా కెమెరాలన్నింటికీ మరమ్మతులు చేయించి వెంటనే వినియోగంలోకి తీసుకొస్తాం.

# వట్టిపోతున్న బోరుబావులు..!



ఈ వర్షాకాలం వానలు సమృద్ధిగా కురిశాయి. వాగులు, వంకలు పొంగిపొర్లి జలశయాలు నిండుకుండలను తలపించాయి. అధిక వర్షాలతో ఖరీఫ్‌లో రైతులకు దిగుబడులు సరిగా రాలేదు. ఆ లోటును యాసంగిలో తీర్చుకుందామనుకున్న కర్షకులకు నీటి ఎద్దడి కష్టాలు తప్పటం లేదు. యాసంగిలో ప్రధానంగా వరి, మొక్కజొన్న పంటను బోరుబావుల కింద రైతులు సాగుచేశారు. పైరు ఆశాజనకంగా ఉండటంతో మురిసిపోయారు. పంట మధ్యకాలంలో భూగర్భజలాలు తగ్గుముఖం పట్టడంతో బోరుబావులు చుక్కనీరు రాక వట్టిపోతున్నాయి. మార్చికి ముందే ఈ పరిస్థితి ఉంటే రాబోయే కాలంలో మరింత తగ్గే ప్రమాదం ఉంది. వేసిన పంటలు చేతికి వస్తాయో లేదోనని రైతుల ఆందోళన చెందుతున్నారు. మూడు బోరుబావులు వట్టిపోవటంతో పంటపూర్తిగా ఎండిపోయింది. దాదాపు రూ.1.50లక్షలు పంటసాగుకోసం ఖర్చుచేశారు. దాదాపు 300క్వింటాళ్ల దిడుబడి వచ్చేది. క్వింటాలుకు రూ.2,300 చొప్పున రూ.13 లక్షల వరకు ఆర్థికంగా నష్టపోయానని వాపోయారు. ముథోల్ నియోజకవర్గంలో బస్టాల్(భూమిరకం) ఉండటంతో భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్నాయి. రైతులు తమ పంటలకు నీరు అందించటంలో పొదుపును పాటిస్తేనే ప్రయోజనంగా ఉంటుంది. నిరంతరం త్రీఫేజ్ విద్యుత్తు ఉండటంతో రైతులు విచ్చలవిడిగా నీటిని అందించి వృథా చేస్తున్నారు. దీంతో బోరుబావుల్లో నీరు తగ్గుముఖం పడుతోంది. కొన్ని వట్టిపోతున్నాయి. పంటలను కాపాడుకునేందుకు నీటిని పొదుపుగా వాడుకోవాలి. రానున్న రోజుల్లో జిల్లాలో భూగర్భ జలాలు మరింత తగ్గే అవకాశం ఉంది.

# గృహరుణ విముక్తి.. 66వేల మందికి లబ్ధి




ఆదిలాబాద్ :తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు గృహ నిర్మాణ సంస్థ మంజూ రు చేసిన రుణాలకు సంబంధించిన బకాయిలు రద్దుకు ముఖ్య మంత్రి కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో నిర్ణయించారు. దీంతో ఆదిలాబాద్, నిర్మల్, కుమురం భీం, మంచిర్యాల జిల్లాలకు చెందిన బకాయిలు దాదాపు రూ.300 కోట్లు రద్దు కాగా, 66,523 మంది లబ్ధిదారులకు ఊరట కలగనుంది. వాస్తవానికి తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక కొందరు స్వచ్ఛందంగా వాయిదాలు చెల్లించిన వారిని మినహాయిస్తే ప్రభుత్వం బకాయిల వసూళ్ల జోలికి పోలేదు. పదేళ్లుగా పేరుకుపోయిన బకాయిలపై తాజాగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో లబ్ధిదారులు రుణ విముక్తులయ్యారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ 1983-84 ఆర్థిక సంవత్సరం నుంచి వివిధ పథకాల కింద పేదలకు ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం చేస్తోంది. కాంగ్రెస్, తెలుగుదేశం ప్రభుత్వాల హయాంలో ఇందిరమ్మ, రచ్చబండ, రూరల్ హౌజింగ్, అర్బన్ హౌజింగ్ పథకాలు, బీడీ కార్మికులు, నేతకార్మికులు, మత్స్య కార కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి రుణ సదుపాయం కల్పించింది. ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు రూ.40 వేల నుంచి రూ.లక్ష వరకు రుణాలను అందజేసింది. ఏటా వాయిదాల రూపంలో తిరిగి డబ్బులు చెల్లించేలావెసులుబాటు కల్పించింది. రెండు దశాబ్దాల కిందట లబ్ధిదారులు నిర్మించుకున్న ఇళ్లకు సంబంధించిన బకాయిలను ప్రభుత్వాలు వసూలు చేయలేదు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక ప్రభు త్వం రెండు పడక గదుల గృహ నిర్మాణ పథకాన్ని తీసుకువచ్చింది. ఇళ్ల ను నిర్మించి ఉచితంగా లబ్ధిదారులకు పంపిణీ చేయడంతో పాత పథకా లన్నీ మరుగునపడ్డాయి. అప్పటిదాకా పేరుకుపోయిన బకాయిల వివరాలను ప్రభుత్వం 2018-19లోనే జిల్లాల వారీగా సేకరించింది. ఎట్టకేలకు ప్రభుత్వ నిర్ణయంతో ఆ బకాయిలన్నీ అధికారికంగా రద్దయినట్లయింది. ఆదిలాబాద్ పట్టణ శివారులో ఏర్పాటైన ఇందిరమ్మ కాలనీ ఇది. 2007లో కాంగ్రెస్ ప్రభుత్వం లేఅవుట్ చేసి 725 ఇంటి స్థలాలను అందజేసింది.

# ఇష్టారాజ్యంగా రహదారుల పనులు



సంగారెడ్డి : పది కాలాలపాటు మన్నికగా ఉండాల్సిన పనులు మూణ్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి.సిమెంటు, ఇసుక కలపడంలో, క్యూరింగ్ చేయడంలో గుత్తేదారులు నిబంధనలు పాటించక పోవడమే నాణ్యత లోపాలకు ప్రధాన కారణమని తెలుస్తోంది. చాలాచోట్ల రాతిపొడి వినియోగించడంతో పగుళ్లు వస్తున్నాయని, ఇంజినీరింగ్ అధికారుల పర్యవేక్షణ కొరవడిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో కచ్చా రహదారులను సిమెంట్ కాంక్రీటు(సీసీ) రోడ్లుగా మార్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా ఉపాధి, ఎస్‌డీఎఫ్ నిధులు కేటాయించారు. రూ.5 లక్షల వరకు నామినేషన్ పద్ధతి ఉండడంతో ఇదే అదనుగా కొందరు రాజకీయ నేతలు గుత్తేదారులుగా అవతారమెత్తి మొక్కుబడిగా పనులు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజాప్రతినిధులు, వారి అనుచర వర్గం వారు ఈ పనుల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని పలువురు అంటున్నారు. మండల కేంద్రం కొం డాపూర్‌లో తపాలా కార్యాలయం నుంచి ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాల వరకు సీసీ రహదారి నిర్మాణ పనులు చేశారు. ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్‌డీఎఫ్) రూ.10 లక్షలతో రెండు నెలల కిందట రోడ్లు వేశారు. రహదారిపై మూడు చోట్ల పగుళ్లు వచ్చాయి. మరో రూ.10 లక్షలతో గ్రామంలో ఇతర చోట్ల చేసిన పనుల్లోనూ అదే తీరు కనిపిస్తోంది. సంగారెడ్డి మండలం ఇర్గిపల్లిలో రెణ్నెల్ల కిందట రూ.5 లక్షల చొప్పున ఖర్చు చేసి రెండు సీసీ రహదారులను వేశారు. మునిమంద సాయమ్మ ఇంటి నుంచి తలారి పోచమ్మ ఇంటి వరకు, మన్నె రత్నమ్మ ఇంటి నుంచి తలారి శాంతమ్మ ఇంటి వరకు రూ.10 లక్షల ఉపాధి నిధులతో సీసీ రహదారులు నిర్మించారు. పనులు చేసిన నెల రోజులకే రహదారి అంతా పగుళ్లు పడ్డాయి. మూడు నుంచి నాలుగు చోట్ల బీటలువారాయి. రహదారి పూర్తయినా ఇప్పటి వరకు ఇరువైపులా సైడ్‌బర్మ్ వేయలేదు. దీంతో చోదకుల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఎడ్ల బండ్లు తిరుగుతుండడంతో రహదారి అంచులు ధ్వంసమవుతున్నాయి. కంది మండలంలోని చిద్రుప్ప, ఆరుట్లలో సీసీ రహదారులు నిర్మించారు. ఉపాధిహామీ పథకం కింద రూ.5 లక్షల చొప్పున రూ.10 లక్షల వరకు ఖర్చు చేశారు. ఇరువైపులా ఇప్పటి వరకు సైడ్‌బర్మ్ నిర్మించలేదు. మనూర్, నాగల్‌గిద్ద, సిర్గాపూర్, సరిహద్దు ప్రాంతాల్లో ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. సదాశివపేట, జహీరాబాద్, నారాయణఖేడ్, అందోల్, పుల్కల్, కంగ్టి, చౌటకూర్ మండలాల్లోనూ పనులు ఇలాగే చేస్తున్నారన్న విమర్శలొస్తున్నాయి. జిల్లాలో ఉపాధి, ఎస్‌డీఎఫ్ పథకం ఏదైనా పనులు నాణ్యంగా చేయాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు. నాణ్యత విభాగం అధికారులు పర్యవేక్షించాకే బిల్లులు చెల్లిస్తున్నాం. సైడ్‌బర్మ్ వేయలేని చోట్ల మొరం పరిచేలా చర్యలు తీసుకుంటాం.

# ఆర్థిక ఇబ్బందుల్లో ఉపాధి కూలీలు



నల్గొండ :వారంతా రెక్కాడితే గానీ డొక్కాడని దినసరి కూలీలు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా)లో కూలీ చేసి వచ్చిన వేతనంతోనే అవసరాలు తీర్చుకునేది. అయితే పని చేసి ఏడాది గడిచినా కూలీ డబ్బులు ఖాతాల్లో పడకపోవడంతో వారంతా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదంతా తుంగతుర్తి, నూతన్‌కల్ మండలాల్లోని పలు గ్రామాల ఉపాధి హామీ కూలీల దుస్థితి. మరోవైపు ఆధార్ అనుసంధానం కాకపోవడం, ఇతరుల పేరుతో అనుసంధానించడం, వేలిముద్రలు పడకపోవడం తదితర కారణాలతో కూలీల ఖాతాల్లో డబ్బులున్నా.. వాటిని డ్రా చేయలేని పరిస్థితి నెలకొంది. తుంగతుర్తి మండల కేంద్రంతో పాటూ నూతన్‌కల్, మద్దిరాల మండలాల్లోని పలు గ్రామాల ప్రజలు గతేడాది వేసవిలో చెరువుల్లో పూడికతీత, కాల్వల మరమ్మతులు తదితర పనులను 18 వారాల పాటు చేశారు. దీనికి సంబంధించిన వేతనాలు నెల రోజుల్లో కూలీల పోస్టాఫీస్ ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం నేరుగా జమ చేస్తుంది. అయితే క్షేత్రస్థాయిలో చేసిన పనులను కంప్యూటర్‌లో నమోదు చేసే ప్రక్రియలో సిబ్బంది, అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ఒక్క తుంగతుర్తి మండల కేంద్రంలోని సుమారు 4 వేల జాబ్‌కార్డుదారులకు ఒక్కొక్కరికి రూ.5 వేల నుంచి రూ.6 వేల వరకు వేతనాలు నిలిచిపోయాయి. ఇవే సుమారు రూ.2.4 కోట్ల మేర బకాయిలున్నాయి. నూతన్‌కల్ మండలంలోని యడవెల్లి, వెంకెపల్లి, చిల్పకుంట్లలో సుమారు 200 మంది కూలీలు గతేడాది పనిచేసిన వేతనాల కోసం నిరీక్షిస్తున్నారు. ఈ మండలాల్లో క్షేత్రస్థాయిలో ఉపాధి పనులను పర్యవేక్షించే పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయిలో ఎంపీడీవోలు పనుల నమోదులో ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతోనే ఈ పరిస్థితి ఎదురైందన్న వాదనలున్నాయి. గతంలో తెలుగు రాష్ట్రాలకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఉండగా..గతేడాది కేంద్రం ప్రభుత్వం తెలుగు రాష్ట్రాలకు సైతం దేశ వ్యాప్తంగా ఏ సాఫ్ట్‌వేర్ వాడుతున్నారో దాని పరిధిలోకి తెచ్చింది. దీంతో చాలామంది పేర్లు కొత్త సాఫ్ట్‌వేర్‌లో కనిపించడం లేదని కూలీలు వాపోతున్నారు. మరికొన్ని చోట్ల బ్యాంకు ఖాతాలు, ఆధార్ అనుసంధానం నిలిచిపోవడంతో కూలీల ఖాతాల్లోకి డబ్బులు రాలేదని తెలిసింది. ఇవన్నీ చూసుకోవాల్సిన క్షేత్రస్థాయి అధికారులు మస్టర్‌లలో బిల్లుల నమోదులో జాప్యం చేసినట్లు తెలిసింది. పనిచేసినా తమకు వేతనాలు రావడం లేదని పలుమార్లు ఆయా మండలాల అధికారులకు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం ఉండటం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు.

# పూర్తికాని నిర్మాణాలు.. పంచాయతీలకు కష్టాలు



సిద్దిపేట:పాలనా సౌలభ్యానికి ప్రభుత్వం నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసింది. వాటికి భవనాలు నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి.. నిధులూ మంజూరయ్యాయి. నిర్మాణ పనులు మాత్రం పూర్తికాక గ్రామ ప్రజలు, సిబ్బంది ఇరుకు గదుల్లోనే కొనసాగాల్సి వస్తోంది. ఇదీ జిల్లాలోని పలు మండలాల్లో పరిస్థితి. సిద్దిపేట నియోజకవర్గం పరిధిలో 85 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటిలో 74 పంచాయతీలకు మాత్రమే సొంత భవనాలు ఉన్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత 2018 ఆగస్టులో 500 జనాభా ఉన్న తండాలను, పల్లెలను ప్రభుత్వం పంచాయతీలుగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కొత్తగా ఏర్పాటైన పంచాయతీలను పాఠశాలల్లో, సామాజిక అద్దె భవనాల్లో సర్దుబాటు చేశారు. అప్పటి నుంచి అవే భవనాల్లో కార్యాలయాల కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నారు. సిద్దిపేట అర్బన్ మండలంలో బొగ్గులోనిబండ, కిష్టసాగర్ నూతన పంచాయతీలుగా ఆవిర్భవించాయి. రెండూ ప్రభుత్వ పాఠశాల గదుల్లో కొనసాగుతున్నాయి. నాంచారుపల్లిలో పంచాయతీ కార్యాలయం నిర్మాణంలో ఉంది. బక్రిచెప్యాలకు నిధులు మంజూరయ్యాయి.సిద్దిపేట గ్రామీణ మండలంలో బండచర్లపల్లి, రాంపూర్, సీతారాంపల్లి పంచాయతీలు నూతనంగా ఏర్పాటయ్యాయి. ఇవన్నీ సామాజిక భవంతుల్లో ఉన్నాయి. నారాయణరావుపేట మండలంలో కొత్త పంచాయతీ బంజేరుపల్లిలో మహిళా సమాఖ్య భవనంలో కార్యాలయం ఏర్పాటైంది. నంగునూరు మండల కేంద్రంలో భవనం శిథిలావస్థకు చేరింది. ఖాళీగా ఉన్న బీసీ వసతిగృహంలో నిర్వహిస్తున్నారు. పంచాయతీ సమావేశాలకు స్థానిక పశువైద్యశాల ఖాళీ స్థలంలో కింద కూర్చొని ఏర్పాటు చేసుకుంటున్నారు.చిన్నకోడూరు మండలం రంగాయిపల్లిలో పాల సేకరణ కేంద్రంలో కార్యాలయాన్ని కొనసాగిస్తున్నారు. సమావేశాల నిర్వహణకు ఇబ్బందులు పడుతున్నారు. వర్గల్ మండలంలో నూతనంగా 12 గ్రామ పంచాయతీలు ఏర్పడగా భవనాలు నిర్మించుకోవాలని ఒక్కో గ్రామానికి రూ.20 లక్షల నిధులు మంజూరయ్యాయి. పాత పంచాయతీలలో 11 భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని నిధులిచ్చారు. మండలంలో ఆరు గ్రామాల్లో మాత్రమే భవనాలు పూర్తయ్యాయి. మిగతా చోట్ల నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. నిధులు సరిపోవటం లేదని సర్పంచులు చెబుతున్నారు. ఈజీఎస్ నిధులు పూర్తయితే గడా నుంచి రూ.10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ సిద్ధికీ పేర్కొన్నారు. సామలపల్లి, మల్లారెడ్డిపల్లిలో ప్రభుత్వ స్థలాలు లేకపోవటంతో నిర్మించడం లేదు. ఇక్కడ ప్రైవేటు గదుల్లో పంచాయతీ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు.

# భూగర్భ జలాల పెంపునకు చర్యలు



మోత్కూరు:తుంగతుర్తి నియోజకవర్గంలోని మోత్కూరు, అడ్డగూడూరు, తిరుమలగిరి, నాగారం మండలాల్లో ప్రవహిస్తున్న మూసీ, బిక్కేరు వాగుల వెంట ఇసుక బోర్లు ఏర్పాటు చేసుకొని వేలాది ఎక రాల్లో వరి, ఇతర పంటలు పండిస్తున్నారు. ఒక్కో ఊర్లో 150 నుంచి 200లకు పైగా ఇసుక బోర్లపై ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తున్నారు. ఈ ఇసుకలో అడ్డుకట్టలు(చెక్‌డ్యామ్‌లు) నిర్మిస్తే వర్షాకా లంలో నీళ్ల నిలిచి భూగర్భజలాలు పెరుగుతాయి. ఎండాకాలంలోనూ పంటలకు ఢోకా ఉండదు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం మూసీ, బిక్కేర్లలో ఆరు చోట్ల అడ్డుకట్టల నిర్మాణానికి రూ.77 కోట్లు మంజూరు చేసింది. గతేడాది వర్షాలతో పనులు నిలిచిపోయిన ఐదు చోట్ల ముమ్మరంగా సాగుతున్నాయి. అడ్డగూడూరు మండలం ధర్మారం వద్ద రూ.8.40 కోట్ల తో చేపట్టిన పనులు 80 శాతం దాక జరిగాయి. వర్షాల కారణంగా పనులు నిలిచిపోయాయి. నేటికీ ప్రారంభించలేదు. నీటిపారుదలశాఖ ఉన్నతాధికారుల బృందం పనులను పరిశీలించి డిజైన్‌ను మార్పు చేసిం ది. కొత్త ఆకృతి ప్రకారం అదనపు నిధులు మం జూరు కావాల్సి ఉంది. చెక్‌డ్యామ్‌లు నిర్మించే ప్రాంతంలో సుమారు ఐదు కిలోమీటర్ల మేర నీళ్లు నిలిచి ఇసుకలో భూగర్భజలాలు పెరగనున్నాయి. ఒక్కో చెక్‌డ్యామ్ పరిధిలో 1,500 నుంచి రెండు వేల ఎకరాల్లో పంట పొలాలకు ఇసుకబోర్ల ద్వారా సాగునీరందించే అవకాశం కలుగుతుంది. కొన్ని గ్రామాలకు బిక్కేరు వాగునుంచి తాగునీటి సౌకర్యం పొందుతున్నారు. అడ్డుకట్టల నిర్మాణంతో వేసవి లోనూ ఇసుక బోర్లు వట్టిపోవు. వీటి వల్ల ధర్మారం, చిన్నపడిశాల, పెద్దపడిశాల, తాటిపాముల, నందాపురం, అనంతారం, కోటమర్తి, లక్ష్మీదేవికాల్వ, ఈటూరు, వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లి, వస్తకొం దూరు, జానకీపురం, చిర్రగూడూరు, గ్రామాల ప్రజలకు మేలు జరగనుంది. నిర్మాణాలు పూర్తయితే భూగర్భ జలాలతోపా టు ఆయకట్టు పెరిగే అవకాశం ఉందని రైతులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

# పట్టాలపై.. మృత్యుఘంటికలు



తూప్రాన్: సంగారెడ్డి జిల్లాకు చెందిన 26 ఏళ్ల యువకుడు ప్రేమ విఫలమైందని మనోవేదనకు గురయ్యాడు.తూప్రాన్‌కు వచ్చి బ్రాహ్మణపల్లి శివారులో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉంటాడని భావించిన ఆ తల్లిదండ్రులకు పుత్రశోకమే మిగిలింది. శివ్వంపేట మండలం దొంతికి చెందిన 29 ఏళ్ల యువకుడు వివాహమైన 25 రోజులకే బ్రాహ్మణపల్లి శివారులోనే ప్రాణాలు తీసుకున్నాడు. పెళ్లయి ఆనందంగా ఉంటాడనుకుంటే, ఆయువు తీసుకోవడంతో ఆ కుటుంబంలో తీరని విషాదాన్ని నింపింది.

మూడేళ్ల క్రితం తూప్రాన్ పురపాలిక పరిధి పడాలపల్లికి చెందిన ఇద్దరు ప్రేమికులు ఆ గ్రామ శివారులోనే రైలు కిందపడి బలవన్మరణానికి పాల్పడ్డారు. రెండు కుంటుబాల్లో వేదనే మిగిలింది. జిల్లాలో మనోహరాబాద్ నుంచి రామాయంపేట మండలం వరకు సుమారు 60 కిలోమీటర్ల రైల్వే లైను విస్తరించి ఉంది. కూచారం, బ్రాహ్మణపల్లి, మాసాయిపేట, వడియారం, మిర్జాపల్లి, అక్కన్నపేట రైల్వేస్టేషన్ల పరిధిలో మూడున్నరేళ్లలో 49 మంది రైళ్ల కింద పడి ప్రాణాలు తీసుకున్నారు. వీరిలో 80శాతం 30ఏళ్ల లోపు వారే ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రధానంగా ప్రేమ వ్యవహారాలకు సబంధించి అధికంగా జరుగుతున్నాయి. ఇక ఆర్థిక సమస్యలు తాళలేక కొందరు, కుటుంబ సమస్యలతో మరికొందరు బలవన్మరణాలకు పాల్పడుతున్నట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. ఆయా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో గస్తీ పెంచి నివారణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటీవల చాలా మంది యువతీ యువకులు చదువుకుంటున్న సమయంలో ప్రేమ వైపు మళ్లతున్నారు. ప్రధానంగా 16 నుంచి 30ఏళ్ల వరకు విఫలమైందనే కారణంతోనే తనువులు చాలిస్తున్నారు. తల్లిదండ్రులు, వారి బాధ్యతలను చూసే వారి పర్యవేక్షణతో ఇలాంటి సంఘటనలకు అడ్డుకట్ట వేయవచ్చు. పిల్లలు ఏం చేస్తున్నారనే విషయాన్ని గమనిస్తూ, వారితో కొద్దిసేపు గడిపితే ఇలాంటి ఆలోచనలు రాకుండా ఉంటాయని మానసిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఏ విషయంలోనైనా యువత త్వరగా ఒత్తిడికి గురయ్యే అవకాశం ఉంటుంది. ఏమైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు స్నేహితులు, తల్లిదండ్రులతో బాధను పంచుకుంటే కొంత ఉపశమనం లభిస్తుంది. మంచి లక్ష్యాలను చేసుకుని ముందుకు సాగాలి.

# ఉద్యానం సాగు తగ్గుముఖం




సూర్యాపేట:జిల్లాలో ఉద్యాన పంటల సాగు క్రమంగా తగ్గుతోంది. రైతులు ఎక్కువగా కొనుగోలు కేంద్రాలున్న వరి, ఎక్కువ ధర పలుకుతున్న మిర్చి, పత్తి లాంటి వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. వరి పండించిన తరువాత మళ్లీ ఇతర పంటలు సాగు చేయాలంటే ఖర్చుతో కూడిన పని కావడంతో అన్నదాతలు వెనకడుగు వేస్తున్నారు. ఉద్యాన పంటలు పండించాలంటే కూలీల కొరత, నీటి లభ్యత గురించి ఆలోచించాల్సి వస్తోంది. జిల్లా అధికారుల గణాంకాల ప్రకారం గతేడాదితో పోలిస్తే సాగు తగ్గుముఖం పట్టినట్లు తెలుస్తోంది. సిబ్బంది కొంత, ఉన్నవారితోనే జిల్లా అంతటా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం కష్టతరమవుతోంది. ఉద్యాన పంటల ప్రాముఖ్యంపై అవగాహన కల్పిస్తే ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. జిల్లాలో ఇప్పటికే కొందరు రైతులు మామిడి తోటలను తొలగించి ఇతర పంటలు సేద్యం చేస్తున్నారు. పూత రాలిపోతుండటం, కాతకొచ్చాక ఈదురుగాలులు, వడగండ్ల వర్షాలకు కాయలు నేలరాలుతుండటంతో కొత్తగా మామిడి సాగు చేపట్టేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. మామిడి సాగును ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా... క్షేత్రస్థాయిలో మాత్రం రైతులు దృష్టి సారించడం లేదు. మోతె, నూతనకల్, మద్దిరాల, చివ్వెంల, పెన్‌పహాడ్, తుంగతుర్తి మండలాల్లో మామిడి తోటలు అధికంగా ఉండేవి. ప్రస్తుతం ఆయా మండలాల్లో చాలా వరకు తగ్గుముఖం పట్టింది. వేధిస్తున్న కోతుల బెడద.. మామిడి, ఇతర పండ్ల తోటలనూ సేద్యం చేయాలంటే కోతుల బెడద కారణంగా రైతులు జంకుతున్నారు. ప్రస్తుతం సపోట, జామ, బత్తాయి వెయ్యి ఎకరాల్లో మాత్రమే సాగవుతోంది. పుచ్చ కేవలం 150 ఎకరాలకే పరిమితమైంది. గతేడాది 200 ఎకరాల్లో సాగుచేశారు. వేసవిలో పుచ్చ, ఖర్బూజకు మంచి డిమాండ్ ఉండటంతో వాటిని పండించేందుకు రైతులు గతంలో ఆసక్తి చూపేవారు. ఈ సారి వీటి సాగు కూడా తగ్గడం గమనార్హం. జిల్లాలో పండించిన మామిడి, పుచ్చ, ఖర్బూజ, సపోట, జామ పంటలను విక్రయించేందుకు మార్కెటింగ్ సదుపాయం లేదు. నేరుగా దళారులకు విక్రయించాల్సి రావడంతో అంతగా లాభాలు రాని పరిస్థితి నెలకొంది. మధ్యవర్తులు తక్కు వ ధరకు కొంటుండటంతో పెట్టుబడి కూడా రావడం లేదని చెబుతున్నారు. పండించిన పంటను విక్రయించాలన్నా శ్రమతో కూడిన పని కావడంతో రైతులు అంతగా శ్రద్ధ చూపడం లేదు. ప్రభుత్వం స్పందించి పండ్లను మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కర్షకులు కోరుతున్నారు. జిల్లాలో ఉద్యాన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఆయా పంటల ప్రయోజనాలను వివరిస్తున్నాం. ఇప్పటికే ఆయిల్‌పామ్ సాగు లక్ష్యం దిశగా అడుగులు వేస్తున్నాం. వరిపైనే కాకుండా మామిడి, ఇతర పండ్ల తోటలు పండించేదిశగా అన్నదాతలు ఆలోచనలు చేయాలి.

# ఇష్టానుసారంగా ఇటుక బట్టీల నిర్వహణ



మెదక్: ఇదే మండలం గుడితండా శివారులో 16 ఉన్నాయి. వీటిల్లో పనిచేసే కార్మికులకు కనీస సదుపాయాలు కరవయ్యాయి. చాలా చోట్ల చిన్నారులతోనూ పనులు చేయిస్తుండటం గమనార్హం. కంది మండలం ఆరుట్ల, తున్కిల తండా, ఎర్దనూర్, మామిడిపల్లి పరిధిలో 17 ఉన్నాయి. అనుమతి లేనివి ఇక్కడ కొనసాగుతున్నాయి. కార్మికులకు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన గుడిసెల్లో ఉంటున్నారు. నిబంధనల అమలులో ఆయా శాఖల అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండటం అనుమానాలకు తావిస్తోంది. ఈ రెండు మండలాల్లోనే కాదు... ఉమ్మడి జిల్లాలో చాలా చోట్ల ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. బట్టీల నిర్వాహకులు నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. ఆదాయ సంపాదనే లక్ష్యంగా ప్రకృతి వనరులను కొల్లగొడుతున్నారు. పొట్టకూటి కోసం పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చి వీటిల్లో పనిచేస్తున్న కూలీల పరిస్థితి దుర్భరం. చిన్నారుల భవిష్యత్తు బట్టీల్లో మసిబారుతోంది. ఇటుక బట్టీల వద్ద ఏర్పాటుచేసిన తాత్కాలిక నివాసాల్లో కూలీల కుటుంబాలకు ఇబ్బందులు తప్పడంలేదు. రేకులతో నిర్మించిన షెడ్లలో కనీస సదుపాయాలు కరవయ్యాయి. మహిళలకు కనీసం స్నాన గదులు కూడా లేని దుస్థితి. తాగునీటి సదుపాయం కూడా కల్పించడంలేదు. రాత్రిపూట సరైన వెలుతురు లేకపోవడంతో నివాసల చెంత పాములు సంచరిస్తుండటంతో భయంగా కాలం వెళ్లదీస్తున్నామని వలస కూలీలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. చిన్నారులు ఉజ్వల భవితకు బాటలు పడాలంటే బడివైపు అడుగులు వేస్తేనే సాధ్యం. విద్యాహక్కు చట్టం ప్రకారం 14ఏళ్లలోపు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అందించాలి. బట్టీల్లో పనిచే స్తున్న కూలీల పిల్లలకు చదువు అందని ద్రాక్షలా మారింది. పని ప్రదేశాల్లో బడుల ఏర్పాటుకు ఏటా అధికారులు సర్వే చేస్తున్నారు. ప్రతిపాదనలు పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చకపోవడంతో కొన్ని చోట్ల బడులు ఏర్పాటుచేసి మమ అనిపిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 150కి పైగా ఇటుక బట్టీలు ఉన్నాయి. సంగారెడ్డి జిల్లాలో కంది, సంగారెడ్డి, కొండాపూర్, జహీరాబాద్, మెదక్ జిల్లాలో నర్సాపూర్, శివ్వంపేట మండలాల్లో ఎక్కువగా ఉన్నాయి. సిద్దిపేట జిల్లాలో 30వరకు ఉన్నాయి. బిహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు చెందిన కూలీలు ఆయా బట్టీల్లో పనిచేస్తున్నారు.

# తరుగుతో రేషన్ డీలర్లకు తప్పని తిప్పలు




మిర్యాలగూడ : మిర్యాలగూడలోని ఓ రేషన్ దుకాణంలో 50 కిలోల బస్తాలో 46.230 కిలోలు మాత్రమే వచ్చిన బియ్యం రేషన్ కార్డులు కలిగిన పేదలకు ఒక్కో యూనిట్‌కు 5 కిలోల చొప్పున కేంద్రం ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తుంది. అయితే రేషన్ దుకాణాలకు సరఫరా చేసే ఎంఎల్ఎస్ (మండల్ లెవల్ స్టాక్) పాయింట్ల నుంచి భారీ మొత్తంలో తరుగు వస్తుండడంతో ఓ వైపు డీలర్లు, మరో వైపు లబ్ధిదారులు నష్టపోతున్నారు. ఒక్కో రేషన్ దుకాణానికి సుమారు 100 నుంచి 150 క్వింటాళ్ల బియ్యం ప్రతి నెలా సరఫరా చేస్తారు. దీంట్లో ప్రతి నెల మూడు నుంచి నాలుగు క్వింటాళ్ల మేర తరుగు వస్తోందని డీలర్లు ఆరోపిస్తున్నారు. 50 కిలోల బస్తాలో 46 నుంచి 48 కిలోలు మాత్రమే బియ్యం వస్తున్నాయని, దీంతో తాము తీవ్రంగా నష్ట పోతున్నామని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎఫ్‌సీఐ గోదాముల నుంచి ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్లకు బియ్యం చేరవేస్తారు. ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సరఫ రా చేస్తారు. ఈ సమయంలో పర్యవేక్షణ లోపం వల్ల బస్తాలు ఎలా ఉంటే అలాగే లారీలోకి లోడ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎంఎల్ఎస్ పాయింట్ల బాధ్యులు సైతం తరుగుపై నిఘా పెట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని డీలర్లు ఆరోపిస్తున్నారు. మరో వైపు కమీషన్ కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సి వస్తోందని రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గతేడాది డిసెంబరు నుంచి కమీషన్ రాలేదని వాపోతున్నారు. డీలర్లకు కిలో బియ్యానికి 70 పైసలు కమీషన్ అందిస్తారు. నెలలో వంద క్వింటాళ్ల బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేస్తే రూ.7 వేలు కమీషన్ వస్తుంది. ఇచ్చే అరకొర సైతం ప్రతి నెలా సక్రమంగా ఇవ్వక పోవడంతో ఇబ్బందులు పడుతున్నామని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెలా సరఫరా చేసే బియ్యంలో సుమారు మూడు క్వింటా ళ్ల మేర తరుగు వస్తోంది. ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌ఛార్జులకు విన్నవించినా పట్టించుకోవట్లేదు. దీంతో తీవ్రంగా నష్టపోతున్నాం. ఉన్నతాధికారులు స్పందించి..ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద తూకం వేసి బియ్యం సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలి. రేషన్ దుకాణాలకు సరఫరా చేసే బియ్యం బస్తాల్లో తరుగు అంశం నా దృష్టికి రాలేదు.

# చిన్న పరిశ్రమలకు మోక్షమెప్పుడు?



వరంగల్: వరంగల్ జిల్లాలోని గీసుకొండ, సంగెం మండలాల పరిధిలో 1203 ఎకరాల్లో నిర్మితమవుతున్న కాకతీయ మెగా జౌళి పార్కులో ఏళ్లు గడుస్తున్నా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) జాడే కనిపించడం లేదు. ఈ పార్కు శంకుస్థాపన 2017 అక్టోబరులో జరిగింది. ఏడాదిలోపు టెక్స్‌టైల్ పార్కును పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తా మని ప్రభుత్వం ప్రకటించింది. భారీ పరిశ్రమలకు 100 నుంచి 300 ఎకరాల వరకు భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తోంది. ఇలా అయితే పెద్ద పరిశ్రమలు నాలుగైదు మాత్రమే ఏర్పాటవుతాయి. ఈ నేపథ్యంలో వరంగల్ ప్రాంతం నుంచి ఇతర రాష్ట్రాలకు వలసవెళ్లిన చేనేత కార్మికులు, స్థానిక చిన్న ఉత్పత్తిదారుల కోసం పార్కులో ప్రభుత్వం ఎంఎస్ఎంఈ కింద 52 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖ నుంచి ఈ పరిశ్రమలకు రూ.7 కోట్లు రావాల్సి ఉంది. ఈ నిధులకు రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.3 కోట్లు జత చేస్తే మొత్తం రూ.10 కోట్లతో మెగా జౌళి పార్కులో ఎంఎస్ఎంఈ యూనిట్లు ఏర్పాటయ్యే అవకాశం ఉంది. ఈ పథకం కింద సూత్రప్రాయంగా (టెంటెటివ్ అప్రూవల్) ఆమోదం లభించినా, నిధులు మాత్రం మంజూరు కాకపోవడంతో చిన్న యూనిట్లు నెలకొల్పాలనుకున్న వారికి నిరాశే ఎదురవుతోంది. హనుమకొండలోని మడికొండ మినీ జౌళి పార్కులో ఇప్పటికే 365 వరకు వస్త్ర పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. వస్త్రోత్పత్తి సైతం ప్రారంభమైంది. ఇదే తరహాల్లో మెగా జౌళి పార్కులో 182 యూనిట్లు నెలకొల్పాలనేది లక్ష్యం. ఒక్కో యూనిట్కు 750 చదరపు గజాల స్థలాన్ని కేటాయిస్తారు. కేంద్ర ప్రభుత్వం కరోనా తర్వాత ఆత్మనిర్భర్ భారత్ కింద ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు ఊతమిస్తామని పలు రాయితీలు ప్రకటించింది. మెగా జౌళి పార్కులో ఏర్పాటుచేయాల్సిన ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటుకు మాత్రం ఎదురుచూపులు తప్పడం లేదు. కేంద్రం 'మిత్ర' పథకం కింద దేశవ్యాప్తంగా ఏడు భారీ జౌళి పార్కుల ఏర్పాటు చేయనున్నట్లు గతంలో ప్రకటించింది. ఈ పథకంలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం దరఖాస్తు చేసుకొంది. మిత్ర కిందకు కాకతీయ జౌళి పార్కును చేరిస్తే రూ.వెయ్యి కోట్లు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికిప్పుడు ఈ పథకం కింద కాకపోయినా ఎంఎస్ఎంఈ కింద రూ.7 కోట్లు వచ్చినా యూనిట్లు నిర్మించే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల శాఖపై ఒత్తిడి తెస్తే నిధులు దక్కే అవకాశం ఉంది. కాకతీయ మెగా జౌళి పార్కులో ఇప్పటికే గణేశా ఎకో పెట్ అనే కంపెనీ నిర్మాణం పూర్తయ్యింది. పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ గతేడాది దీన్ని ప్రారంభించారు. కేరళకు చెందిన కైటెక్స్ పరిశ్రమకు వంద ఎకరాల వరకు స్థలం కేటాయించగా, అందులో పనులు చురుగ్గా సాగుతున్నాయి. 'యంగ్ వన్ కార్పొరేషన్' అనే దక్షిణ కొరియా పరిశ్రమ ప్రతినిధులు తమ యూనిట్ను నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపారు. ఈ నెలాఖరుకు ఈ కంపెనీ ప్రతినిధులు జౌళి పార్కుకు రానున్నారని సమాచారం.

## ఆరోగ్య కేంద్రాల్లో

# మరమ్మతులు పూర్తయ్యేనా?



జనగామ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ వైద్యానికి అధిక ప్రాధాన్యమిస్తున్నాయి. ఇప్పటికే జిల్లాలో పలు ఆరోగ్య ఉపకేంద్రాలను మినీ పీహెచ్‌సీలుగా తీర్చిదిద్దుతున్న ప్రభుత్వం వాటిలో వైద్యులను కూడా నియమించి సేవలందిస్తోంది. అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు సమీపంలోని పట్టణాలకు రాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలు, పల్లె దవాఖానాల్లో వైద్య సౌకర్యాలు కల్పిస్తూ మౌలిక వసతులు కల్పించే చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా నాలుగు నెలల క్రితం జిల్లాలోని 8 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మరమ్మతు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. మూడు నెలలుగా పనులు నత్తనడకన సాగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 12 పీహెచ్‌సీలు, 4 సీహెచ్‌సీలు ఉన్నాయి. కొంత కాలం క్రితమే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుంచి నాలుగు సీహెచ్‌సీలు వైద్యవిధాన పరిషత్ పరిధిలోకి చేరాయి. ప్రస్తుతం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 12 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కొనసాగుతున్నాయి. వీటిలో ఎనిమిది కేంద్రాల్లో వివిధ మరమ్మతు పనుల కోసం ప్రభుత్వం మూడు నెలల క్రితం నిధులు మంజూరు చేసింది. మల్కాపూర్ పీహెచ్‌సీకి రూ.8 లక్షలు, తాటికొండ పీహెచ్‌సీకి రూ.4 లక్షలు, లింగాలఘనపురం పీహెచ్‌సీకి రూ.4 లక్షలు, రఘునాథపల్లి పీహెచ్‌సీకి రూ.7 లక్షలు, కోమల్ల పీహెచ్‌సీకి రూ.8 లక్షలు, కూనూరు పీహెచ్‌సీకి రూ.8 లక్షలు, ఓబుల్‌కేశ్వాపూర్ పీహెచ్‌సీకి రూ.8 లక్షలు, ఇప్పగూడెం పీహెచ్‌సీకి రూ.8 లక్షల చొప్పున మంజూరు చేశారు. ఈ నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలకు రంగులు వేయడం, విద్యుత్తు, ప్లంబింగ్, మరుగుదొడ్ల నిర్మాణం, స్వల్ప మరమ్మతు పనులు చేపట్టాల్సి ఉంది. ఈ పనులను పంచాయతీరాజ్ శాఖకు అప్పగించారు. అయితే రెండు, మూడు ఆరోగ్య కేంద్రాల్లో మాత్రమే పనులు ప్రారంభమయ్యాయి. మిగతా కేంద్రాల్లో ఇంకా ప్రారంభించ లేదు. మరమ్మతు పనులు పూర్తయిన ఆసుపత్రులకు వచ్చే రోగులు, ప్రజలకు మరిన్ని మౌలిక వసతులు కల్పించేలా వైద్యాధికారులు, పంచాయతీరాజ్‌శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఆయా పీహెచ్‌సీల పరిధిలోని ప్రజలు కోరుతున్నారు.

# పూర్తికాని మిషన్ భగీరథ పనులు



మహబూబాబాద్ :కాలనీలు పెరుగుతుండగా అందుకు అనుగుణంగా మౌలిక సౌకర్యాలు కరవయ్యాయి.. మంచినీరు అన్ని కాలనీలకు సరిగా అందడం లేదు.. వేసవి సమీపిస్తోంది.. జిల్లా కేంద్రంలో మిషన్ భగీరథ పనులు ఐదేళ్లుగా కొనసాగుతున్నాయి. విలీన గ్రామాలు మినహాయించి పాత పురపాలక సంఘం పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఇంకా ఇంటింటికి మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు ఇవ్వలేదు. ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా మిషన్ భగీరథ నీటిని దశాబ్దాల కిందట నిర్మించిన పాత పైపులైన్ ద్వారానే పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్నారు. పట్టణంలో రోజూ పది ఎంఎల్‌డీ నీటిని వినియోగించుకోవల్సి ఉంది. ఓవర్ హెడ్ ట్యాంక్‌లు పూర్తి కాకపోవడం, శివారు ప్రాంతాల్లో పైపులైన్ అసంపూర్తిగా ఉండడం వల్ల 7ఎంఎల్‌డీ నీరు మాత్రమే అందుతోంది. లి 2018లో మొదటగా మిషన్ భగీరథ పథకానికి రూ. 56 కోట్లు మంజూరు చేశారు. అప్పట్లో పనులు ప్రారంభించిన ఏజెన్సీ మొదట్లోనే ఆ పనులను నిలిపివేశారు. లి ఆ టెండర్లను రద్దు చేసి 2020లో రూ. 44.33 కోట్లు మంజూరు చేశారు. మరో సంస్థ చేపట్టిన రెండో ప్రాజెక్ట్ పనులు ప్రారంభించి రెండేళ్లు గడిచినా ఇంకా పూర్తి కాలేదు. నాలుగు ఓవర్ హెడ్ ట్యాంక్‌లకు గానూ రెండు ట్యాంకులు మాత్రమే పూర్తయ్యాయి. ఇంకా రెండు ట్యాంక్‌ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. లి ప్రధాన పైపులైన్ నిర్మాణంతో పాటు డిస్ట్రిబ్యూషన్ లైన్ ఏర్పాటు పనులు కూడా పూర్తి కాలేదు. పలు చోట్ల నిర్మించిన పైపులు లీకేజీ, ధ్వంసం కావడం వల్ల వివిధ ప్రాంతాలకు తరచుగా నీటి సరఫరా నిలిచిపోతుంది. రైల్వే లైనింగ్ క్రాసింగ్ వద్ద పైపులు ఏర్పాటు చేయాలి. సిగ్నల్ కాలనీలో గ్యాస్ గోదాం వద్ద పరుపు బండను తొలగించాలి. కంకరబోడ్ సంపు వద్ద రోడ్ క్రాసింగ్ వల్ల ప్రధాన పైపులైన్ పూర్తి కాలేదు. పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో డిస్ట్రిబ్యూషన్ పైపులైన్ నిర్మించ లేదు. మదర్‌థెరిసా కూడలి నుంచి వివేకానంద సెంటర్ వరకు ఒక వైపు కొత్త పైపులైన్ నిర్మించలేదు. వెంకటేశ్వరబజార్, పత్తినాక, సిగ్నల్ కాలనీ, కృష్ణ కాలనీ, అడ్వకేట్స్ కాలనీ, బీఎన్.గుప్తా కాలనీ, బ్యాంక్ కాలనీ, ఎల్‌బీజీ నగర్, ఏటిగడ్డ తండాతో పాటు మరికొన్ని ప్రాంతాల్లో పాతపైపులైన్ ద్వారానే నీటిని సరఫరా చేస్తున్నారు. పట్టణంలో 2020 ఆగస్టులో మిషన్ భగీరథ పనులు ప్రారంభించారు. 2022 ఆగస్టు వరకు పనులు పూర్తి చేయాల్సి ఉంది. గుత్తేదారులు చేసిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం వల్లనే ఇతర పనుల్లో జాప్యం జరుగుతుందనే ఆరోపణలు వస్తున్నాయి. ఈ పథకానికి రూ. 44.33 కోట్లు మంజూరు చేశారు. ఇప్పటి వరకు 120 కిలోమీటర్ల పైపులైన్ నిర్మాణ పనులు పూర్తయినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే పూర్తైన పనికి సుమారు రూ. 31.80 కోట్లు బిల్లులు చెల్లించాలని అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా కేవలం సుమారు రూ. 6.80 మాత్రమే చెల్లించినట్లు తెలుస్తోంది. దీంతో మిగిలిన పనులు ఎలా చేయాలంటూ సంబంధిత సంస్థ నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు.

# గోదాముల్లోనే గన్నీ సంచులు!



వరంగల్:ఖాళీ గన్నీ సంచులకు ధర చెల్లింపులపై ఏర్పడిన చిక్కుముడి 11 ఏళ్లు గడుస్తున్నా వీడలేదు. 2012–13లో రైతుల వద్ద సీసీఐ పత్తి కొనుగోలు చేయగా, ఖాళీ సంచులకు సీసీఐ నిర్ణీత ధరను రైతులకు చెల్లించాల్సి ఉంది. నాడు ఒక్కోదానికి చెల్లిస్తున్న రూ.16 చెల్లిస్తుండగా, రైతు సంఘాల ఆందోళనలతో ఒక్కో గన్నీ సంచికి రూ.25 చెల్లించాలని అప్పటి అధికారులు గెజిట్ విడుదల చేశారు. వ్యాపారులు ససేమిరా ఒప్పుకోక పోవడంతో అప్పటివరకు చెల్లిస్తున్న రూ.16 కూడా చెల్లించలేదు. వ్యాపారులతోపాటు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాపై రైతు సంఘాలు ఒత్తిడి తీసుకు రాగా, గన్నీలను తిరిగి రైతులకే అప్పగించాలని సీసీఐ నిర్ణయించింది. దీంతో ఈ సంచులన్నీ కాటన్ మిల్లుల వద్ద గుట్టగుట్టలుగా పోగయ్యాయి. వాటి నిల్వ కోసం అప్పటి అధికారులు 600 టన్నుల సామర్థ్యం గల మార్కెట్‌లోని మూడు గోదాములను సీసీఐకి కేటాయించి 5,31,750 ఖాళీ గన్నీ బస్తాలు నిల్వ చేశారు. ఇప్పటికీ వాటిని విక్రయించని కారణంగా ఇటు రైతులకు, గోదాముల అద్దె ఇచ్చే పరిస్థితులు లేక మార్కెట్ కమిటీకి నష్టం కలుగుతోంది. 2015లో నిల్వచేసిన గన్నీలను టెండర్ల ద్వారా విక్రయించేందుకు అప్పటి అధికారులు పలుమార్లు యత్నించినప్పటికీ ఆశించిన మేర ధర రాలేదు. అప్పటి నుంచి ఇప్పటివరకు మార్కెట్ అధికారులు గన్నీల విషయంలో చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం. ఇది వరంగల్ ఎనుమాముల మార్కెట్ గోదాము. 11 ఏళ్లుగా దీన్ని తెరవనే లేదు. ఇలా మూడు గోదాములు మూతపడే ఉన్నాయి. కారణమేమిటా అని ఆరా తీస్తే రైతుల వద్ద సీసీఐ కొన్న పత్తికి సంబంధించిన ఖాళీ గన్నీ సంచులతో నిండి ఉన్నాయని తెలిసింది. వీటిలో మొత్తం 5,31,750 సంచులున్నాయి. వీటి విలువ సుమారు రూ.1.6 కోట్లు ఉంటుందని అంచనా. ఒక్కో గోదాము నెల అద్దె ఏడాదికి రూ.3.60 లక్షలు చొప్పున 11 ఏళ్లుగా సుమారు రూ.39.6లక్షలు మార్కెట్ కమిటీ ఆదాయం కోల్పోయింది. ఖాళీ సంచులు ఎందుకు దాచారు.. మార్కెట్ కమిటీ ఆదాయం కోల్పోతున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని 'న్యూస్‌టుడే' పరిశీలిస్తే గన్నీ సంచులకు సంబంధించి రైతులకు చెల్లించాల్సిన ధరపై నాడు అధికారులు నిర్ణయం తీసుకోకపోవడం కారణమని తేలింది. కొన్నేళ్లుగా మార్కెట్ గోదాంలలో నిల్వ ఉన్న గన్నీ సంచుల విషయంపై త్వరలో జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళతాం. ఇప్పటికే మూడు గోదాంల అద్దె చెల్లింపునకు సంబంధించి వరంగల్ సీసీఐ మేనేజర్‌కు లేఖ రాశాం. మార్కెట్ సిబ్బందితో గోదాముల్లో నిల్వ ఉన్న గన్నీల నాణ్యత ఏవిధంగా ఉందో పరీక్షిస్తాం. జిల్లా అధికారుల సూచన మేరకు మరికొన్ని రోజుల్లో సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం. మార్కెట్ గోదాముల్లో 5,31,750 గన్నీ సంచులు నిల్వ ఉన్నాయి. కాటన్ ఇండస్ట్రీస్ వద్ద మరో 16,42,740 ఉన్నాయి. మొత్తం 21,74,490 ఉండగా, ప్రస్తుతం ఒక్కో గన్నీకి ఇస్తున్న రూ.30 చొప్పున చెల్లించాల్సిందే. వీటికి డబ్బులు చెల్లించే విషయంపై ఇప్పటికే హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాం. సుప్రీం కోర్టుకైనా వెళ్లి రైతులకు న్యాయం జరిగేలా ప్రయత్నిస్తాం.

# మిర్చి రైతులకు 'కమీషన్' కష్టాలు



కేసముద్రం:ఈనామ్ రాకతో మార్కెట్‌లో తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనుకున్న అన్నదాతకు నిరాశే మిగిలింది. ఆరేళ్లు గడిచినా మార్కెట్‌లో ఈనామ్ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు. ప్రస్తుతం మిర్చి పంటకు మంచి డిమాండ్ ఉండటంతో రైతులు ఎంతో ఆశతో ఉమ్మడి జిల్లాలోని వరంగల్, మహబూబాబాద్, కేసముద్రం మార్కెట్లలో మిర్చి అమ్ముకునేందుకు వెళ్తున్నారు. అక్కడ కమీషన్ ఏజెంట్లు, వ్యాపారుల హవానే నడుస్తోంది. ఈనామ్ పూర్తిస్థాయిలో అమలు అయితే కూలీ ఛార్జీలు మినహా రైతు ఇతరులకు చెల్లించాల్సిన అవసరం లేదు.. ఈనామ్ అమలు చేస్తున్నామని చెబుతున్న మార్కెట్లలో కేవలం టెండర్లకు మాత్రమే పరిమితం కావడంతో దోపిడీ ఎప్పటిలాగే కొనసాగుతోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తామెర పురుగు, వైరస్ కారణంగా దిగుబడి పోయింది. సాధారణంగా ఎకరాకు 30 క్వింటాలు మిర్చి దిగుబడి వస్తుంది. ఈ ఏడాది చీడ పీడల కారణంగా ఎకరాకు సరాసరి 10 క్వింటాలుకు మించి దిగుబడి రాలేదు. ఎకరా మిర్చి సాగుకు పెరిగిన పెట్టుబడితో సుమారుగా రూ.1.80 లక్షలు ఖర్చు చేశారు. ప్రస్తుతం మార్కెట్‌లో మిర్చి క్వింటాలుకు సరాసరి రూ.20 వేలు పలుకుతుంది. పండిన 10 క్వింటాలు విక్రయిస్తే పెట్టుబడి ఖర్చులు పోగా రూ.10నుంచి రూ.20వేలు మిగులుతాయనే ఆశతో రైతులు మార్కెట్‌కు వెళ్తున్నారు. కాని అక్కడా రైతుల ఎదుర్కొంటున్న పరిస్థితి మరోలా ఉంది. మిగిలే డబ్బుల్లో కమీషన్, నగదు పేరుతో రూ.8వేలు వ్యాపారులే దోపిడీ చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు మిర్చి ధర క్వింటాలుకు రూ.20 వేల చొప్పున 10 క్వింటాళ్లు విక్రయిస్తే ఆ రైతుకు రూ.2 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అందులో హమాలీ, కూలీ చార్జీలు మినహాయించుకొని మిగిలినవి ఇవ్వాలి. కాని వ్యాపారులు రూ.లక్షకు రూ.4 వేల చొప్పున మొత్తం రూ.8 వేలు కోత పెడుతున్నారు. రైతుకు పెట్టుబడి, ఖర్చులు పోను రూ.8వేలు కూడా మిగలక పోవడం గమనార్హం. మిర్చి తోటలో ఎద్దులను మేపుతున్న రైతు పేరు జిన్న సంజీవరెడ్డి. కేసముద్రం మండలం కల్వల గ్రామం. ఒక ఎకరంలో మిర్చి సాగు చేశారు. తామర పురుగు, వైరస్ కారణంగా పంట పూర్తిగా దెబ్బతిన్నది. రూ.1.60 లక్షలు పెట్టుబడి పెట్టారు. ఇప్పటి వరకు 8.34 క్వింటాళ్ల పంట కేసముద్రం మార్కెట్‌లో విక్రయించగా క్వింటాలుకు ధర రూ.19,760 పలికింది. ఈలెక్కన రూ.1,64,798 చెల్లించాల్సి ఉండగా అందులో కమీషన్ పేరిట రూ.4,943, నగదు పేరుతో రూ.3295 మొత్తం రూ.8,238 కోత విధించి మిగిలిన డబ్బులు చెల్లించారు. రెండో విడత దిగుబడి వచ్చే పరిస్థితి లేకపోవడంతో తోటలో పశువులను మేపుతున్నారు.

# వేసవిలో రోజూ నీటి సరఫరా అనుమానమే!



వరంగల్:'నగర ప్రజలకు రోజూ తాగునీటి సరఫరా చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సూచించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ముఖ్యకార్యదర్శి అరవింద్‌కుమార్ హనుమకొండ కలెక్టరేటులో సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సుదీర్ఘకాలం పనిచేసిన విశ్రాంత సీఈ రవికుమార్‌ను గ్రేటర్ వరంగల్ తాగునీటి సరఫరా సలహాదారునిగా నియమించారు. నెల రోజులవుతున్నా.. నీటి సరఫరాలో ఏమాత్రం పురోగతి లేదు. దీంతో వేసవిలో ప్రతిరోజూ నీటి సరఫరా చేయడం కష్టమే అనిపిస్తోంది. నగరంలోని 66 డివిజన్ల వారీగా సమస్యలు, ఇబ్బందులు తెలుసుకునేందుకు మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ ప్రావీణ్య కార్పొరేటర్లతో సమావేశాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే 20 డివిజన్లపై సమావేశాలు ముగిశాయి. కార్పొరేటర్లు నీటి సరఫరా లోపాలు వివరించారు. కొత్తగా మిషన్‌భగీరథ పథకం ద్వారా డిస్ట్రిబ్యూషన్ పైపులైన్లు వేశారు, ఎంటర్ కనెక్షన్(అనుసంధానం) పనులు పెండింగ్‌లో పెట్టారు. లీకేజీలు అరికట్టే పనులు నెమ్మదిగా సాగుతు న్నాయి. చిన్నాచితక కారణాలతో కాలనీలకు నల్లా నీళ్లు సరిగ్గా రావడం లేదని కార్పొరేటర్లు సూచిం చారు. క్షేత్రస్థాయిలో ఏర్పడుతున్న సమస్యలు వివరించారు. వాటిని ఎలా పరిష్కరిస్తారు? ఎన్ని రోజులు పడుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఎండలు మండుతున్నాయి. రోజూ తాగునీరు ఇచ్చేలా చూడాలని కార్పొరేటర్లు, ప్రజలు కోరుతున్నారు. నగరంలోని 66 డివిజన్లలో సుమారు 1950 చదరపు కిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూషన్ పైపులైన్లు వేశామంటున్నారు. విలీన గ్రామాలు, కాజీపేట, హనుమకొండ, వరంగల్ త్రినగరాల్లో చాలా చోట్ల పైపులైన్ల అనుసంధానం(ఎంటర్ కనెక్షన్లు) చేయలేదు. ఎయిర్ వాల్వ్‌లు, స్లూస్ వాల్వ్‌లు ఏర్పాటు చేయాలి ప్రెషర్ తక్కువగా ఉండటంతో ఎత్తుగా ఉన్న కాలనీలకు నల్లా నీళ్లు వెళ్లడం లేదు. 34 కాలనీల్లో కొత్తగా డిస్ట్రిబ్యూషన్ పైపులైన్లు వేయాలి సర్వీస్ రిజర్వాయర్లు తొందరగా నింపాలి కాలనీలకు నీటి సరఫరాకు వాల్వ్‌లు తిప్పేందుకు సిబ్బంది అవసరం

# దుబాయి కరెన్సీ మార్పిడి పేరుతో మోసం

జడ్చర్ల: దుబాయి కరెన్సీ మార్చుకుని లాభపడాలనుకున్న దంపతులను గుర్తు తెలియని వ్యక్తి నిలువునా ముంచాడు. వారి నుంచి రూ.5 లక్షలు తీసుకుని ఉడాయించిన ఘటన ఆదివారం జడ్చర్లలో జరిగింది. సీఐ రమేశ్‌బాబు, ఎస్సై లెనిన్ కథనం మేరకు వివరాలు.. మహబూబ్‌నగర్‌లోని మదీన మసీదు సమీపంలో నివాసం ఉంటున్న సిరాజుద్దీన్ ఆప్టికల్స్ దుకాణం నిర్వహిస్తున్నారు. ఈయనకు వద్దకు వారం రోజుల క్రితం గుర్తు తెలియని ఓ వ్యక్తి వచ్చి తన వద్ద దుబాయ్ కరెన్సీ (దిర్‌హమ్) ఉందని, వాటిని తీసుకుని ఇండియన్ కరెన్సీ ఇవ్వాలని కోరాడు. కరోనా సమయంలో తన వద్ద దిర్‌హమ్స్ ఉండి పోయిందని చెప్పుకొచ్చాడు. తన వద్ద ఉన్న దిర్‌హమ్స్‌ను చూపించాడు. ఇండియన్ రూపాయి విలువ ప్రకారం సుమారు 35 లక్షల వరకు ఉంటుందని, వాటిని తీసుకొని రూ.10 లక్షలు ఇవ్వాలని కోరాడు. జడ్చర్లలోని రైల్వేగేటు సమీపంలో గ్రంథాలయం వద్దకు రావాలని సిరాజుద్దీన్, ఆయన భార్య యాస్మిన్‌ను సూచించాడు. అక్కడికి ఎందుకు రావాలని వారు ప్రశ్నించడంతో దిర్‌హమ్స్ అక్కడే ఉన్నాయని తప్పుదోవ పట్టించాడు. అత్యాశకు పోయిన వారు ఆదివారం జడ్చర్లకు చేరుకుని రూ.5 లక్షలు దుండగుడికి ఇచ్చారు. అతను దుబాయి కరెన్సీ ఉందని ఓ సంచి ఇచ్చాడు. వారు సంచి తెరచి చూడగా అందులో కాగితాలు కనిపించాయి. దుండగుడిని పట్టుకునేందుకు యత్నించగా అతను మరో వ్యక్తితో కలిసి ద్విచక్ర వాహనంపై ఉడాయించాడు. బాధితులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీఐ రమేశ్‌బాబు, ఎస్సై లెనిన్ బృందం ఘటనా స్థలాన్ని చేరుకొని విచారణ చేశారు

# మన బడి పనుల్లో జాగు



ధన్వాడ:విద్యాశాఖ విధించిన గడువు మేరకు ఈ పాటికే పనులు పూర్తి కావాల్సి ఉండగా ఇప్పటికీ చారానా భాగం కూడా పూర్తి కాలేదు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తి కాగానే ప్రత్యేక దృష్టి సారించి పనుల్ని పూర్తి చేయిస్తామని విద్యాశాఖాధికారులు చెబుతున్న పది, ఇంటర్ వార్షిక పరీక్షలు ముంచుకొస్తుండటంతో అంతలోపు పనులు పూర్తి అయ్యేలా కనిపించడం లేదు. జిల్లాకు తొలి విడతలో 174 పాఠశాలల్ని 'మనఊరు మనబడి' పథకానికి ఎంపిక చేశారు. వీటికి గాను రూ.72.43 కోట్లు కేటాయించారు. వీటిలో రూ. 39.32 కోట్లు విద్యాశాఖకు సంబంధించినవి కాగా మిగతా వాటిలో రూ.11.92 కోట్లు ఎన్‌ఆర్‌జీఈఎస్, రూ.21.19 కోట్లు సీపీఎం(సెంట్రల్ ప్రెక్యూర్‌మెంట్ మెటీరియల్)కు చెందినవి. దాదాపుగా అన్ని చోట్ల పనుల్ని పాఠశాల యజమాన్య కమిటీల పేరున అధికార పార్టీకి చెందిన నాయకులు చేపట్టారు. నిధులు అందుబాటులో ఉన్న పనుల్ని పూర్తి చేయలేక పోతుండటంపై విమర్శలు వస్తుండగా చేసిన మేరకు బిల్లులు రాకపోవడం తోనే జాప్యం జరుగుతుందని అధికార పార్టీ నాయకులు అంటున్నారు. కొన్ని చోట్ల పాఠశాలల స్థలాలు వివాదస్పదంగా ఉండటమూ ఆలస్యానికి మరో కారణమంటున్నారు. ఇప్పటివరకు మంజూరైన 174 వాటిలో 26 పాఠశాలలు అన్ని హంగులతో పూర్తి అయ్యాయి. వీటిలో రెండింటిని ఈ పాటికే ప్రారంభించారు. మిగతా 24 పూర్తైన ఎమ్మెల్సీ కోడ్ మూలంగా ప్రారంభానికి నోచుకోలేకపోతున్నాయి. కోడ్ ముగిసిన వెంటనే వీటిని ప్రారంభించే అవకాశం ఉంది. మండల కేంద్రమైన ధన్వాడలోని బాలుర ఉన్నత పాఠశాలలో భోజనశాల పనుల్ని అసంపూర్తిగా వదిలేశారు. గోడలపై భాగాన గ్రిల్స్‌తో పాటు బండలు పర్చాల్సి ఉంది. తాగునీటి ట్యాంకు ఏర్పాటు చేయాలి. మొత్తం రూ.29 లక్షలు మంజూరు కాగా 80శాతం మేరకు పనులు పూర్తి చేసిన ఇప్పటికి రూ.8లక్షలే బిల్లులు వచ్చాయని గుత్తేదారులు వాపోతున్నారు. మిగతా బిల్లులు వచ్చిన తర్వాతనే పనుల్ని పూర్తి చేస్తామంటున్నారు. కొండాపూర్ ఉన్నత పాఠశాలలో విద్యుత్ పనులు పూర్తి అయ్యాయి.

# ఇష్టారాజ్యంగా నాలుగు వరుసల రహదారి నిర్మాణం

ఆసిఫాబాద్:జిల్లాలో నాలుగు వరుసల రహదారి పనులు ప్రారంభమై మూడేళ్లు దాటిపోయింది. ఇప్పటికీ వీయూపీ(వెహికల్ అండర్ పాసింగ్)లు నిర్మాణ దశలోనే ఉన్నాయి. రాజకీయ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి వారికి అనుకూలమైన ప్రదేశాల్లో వీయూపీలను నిర్మిస్తున్నారని స్థానికులు ఆందోళలను చేసినా.. సంబంధిత అధికారులు స్పందించడం లేదు. గ్రామాల్లో కనీసం సర్వీసు రోడ్లు సైతం ఏర్పాటు చేయకపోవడంతో రహదారి పూర్తయిన తర్వాత ప్రజలకు ఇక్కట్లు తప్పేలా లేవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విస్తరణ పనుల్లో భూములు కోల్పోయిన చాలామందికి ఇప్పటికీ పరిహారం రాలేదు. ఆదుకోవాలని నిర్వాసితులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ఫిర్యాదుల విభాగానికి 320 వరకు నిర్వాసితులు అర్జీ పెట్టుకున్నారు. 380 హెక్టార్ల భూమిని సేకరించిన అధికారులు అందుకు రూ.78 కోట్ల వరకు పరిహారం చెల్లించారు. మరో రూ.2 కోట్ల పరిహారం చెల్లింపు పెండింగ్‌లో ఉంది. కొందరు అనర్హులకు సైతం పరిహారం అందగా.. పొరపాటు జరిగిందని రెండేళ్ల క్రితమే చెప్పిన అధికారులు.. ఆ సొమ్ము తిరిగి రాబట్టడంలో విఫలమవుతున్నారు. మరోవైపు ఇళ్లు, పంట చేన్లను కోల్పోయిన అనేక మందికి పరిహారం రాలేదు. వాంకిడి మండల కేంద్రంలో చౌపన్‌గూడ వెళ్లే మార్గంలో ఉన్న కూడలి వద్ద వీయూపీ అత్యవసరమని గుర్తించారు. అనంతరం వీయూపీని ఓ నేత ప్రోద్బలంతో ఆయన కాంప్లెక్స్ ఎదుట నిర్మిస్తున్నారని గ్రామస్థులు ఆందోళన చేశారు. అయినప్పటికీ నేత చెప్పిన చోటే గుత్తేదారు వీయూపీని నిర్మిస్తుండటం గమనార్హం. రెబ్బెన మండలంలోని పులికుంట, నక్కలగూడ, ఇంద్రానగర్ గ్రామాల వద్ద సర్వీసు రోడ్ల



నిర్మాణమే చేపట్టలేదు. రెబ్బెన మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీని గుత్తేదారు కూల్చేశారు. కేవలం రూ.లక్షన్నర వరకే పరిహారం అందించారు. రూ.10 లక్షల వరకు వ్యయం అవుతుందని, ఈ డబ్బులతో గోడ ఎలా నిర్మించాలని వైద్యాధికారులు అంటున్నారు. కూల్చేసిన ప్రయాణ ప్రాంగణాల స్థానంలో కొత్తవి నిర్మించకపోవడంతో ప్రజలు ఎండలోనే వాహనాల కోసం నిరీక్షిస్తున్నారు. వీటికి సంబంధించి డబ్బులు సైతం ఇవ్వలేదని పంచాయతీ సిబ్బంది వాపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా 400 మంది పరిహారం అందని బాధితులున్నారు. మా సోదరి విజయలక్ష్మి పేరు మీద ఉన్న 8 గుంటల భూమి రహదారి విస్తరణలో పోయింది. కేవలం రూ.79 వేల పరిహారం మాత్రమే ఇస్తామని అధికారులు అంటున్నారు. మా జీవనాధారమైన భూమిని తీసుకొని అంత తక్కువ ఇస్తే.. ఎలా బతకాలి. పరిహారం పెంచాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదు. రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన వ్యక్తులకు వివిధ కారణాలతో పరిహారం రాకపోతే విచారణ చేసి, త్వరలోనే అందేలా చూస్తాం. ప్రణాళిక ప్రకారమే వీయూపీలను నిర్మిస్తున్నాం.

# ఆగని రేషన్ బియ్యం అక్రమ దందా

కరీంనగర్ : కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం కాసింపేటకు చెందిన ఓ వ్యక్తి తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామ శివారులోని ఇందిరమ్మ ఇళ్లలో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేయగా, టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. కోతిరాంపూర్‌కు చెందిన వ్యాపారి మహారాష్ట్రకు తరలించడానికి సిద్ధంగా ఉన్న 30 క్వింటాళ్ల సరకు పట్టుకొని ఒకటో ఠాణా పోలీసులకు అప్పగించారు. కరీంనగర్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇరవై రోజుల కిందట 130 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నారు. ఏడుగురిని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రేషన్ బియ్యం దందా జోరుగా సాగుతోంది. టాస్క్‌ఫోర్స్ పోలీసులు, రెవెన్యూ, పౌర సరఫరాల శాఖాధికారులు దాడులు చేస్తున్నా.. పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. సేకరించిన సరకును వ్యాపారులు కస్టం రైస్ మిల్లింగ్‌కు తరలిస్తున్నారు. మరికొందరు ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఇంకొందరు స్థానిక టిఫిన్ సెంటర్లు, హోటళ్లకు విక్రయిస్తున్నారు. ఏయే ప్రాంతాల్లో ఏవిధంగా దందా కొనసాగుతుంది. ఒకప్పుడు రేషన్ బియ్యం అక్రమ దందాకు కేంద్రంగా ఉన్న కరీంనగర్‌లోని రేకుర్తి, తీగలగుట్టపల్లిలో అధికారుల చర్యలతో తగ్గుముఖం పట్టింది. ఇప్పుడు దళారులు కొత్త స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. పల్లెలు, పట్టణాల నుంచి సేకరించిన సరకును కొందరి ఇళ్లల్లో నిల్వ చేసి, అర్ధరాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారు. ప్రభుత్వం చౌక ధరల దుకాణాల్లో ఉచితంగా ఇస్తున్న దొడ్డు బియ్యాన్ని చాలామంది తినడంలేదు. అక్కడ కొనుగోలు చేసి, ఇతరులకు విక్రయిస్తున్నారు. కొందరు దళారులు ద్విచక్రవాహనాలు, ఆటోలపై ఇంటింటికి తిరుగుతూ కొనుగోలు చేస్తున్నారు. మరికొందరైతే ఏకంగా రేషన్ దుకాణాల వద్ద తిష్ఠ వేసి, అక్కడ కొంటున్నారు. లబ్ధిదారుల నుంచి రూ.8కు కొని, బడా వ్యాపారులకు రూ.12 వరకు విక్రయిస్తున్నారు. ఇలా సేకరించిన బడా వ్యాపారులు వాటిని కస్టం రైస్ మిల్లింగ్ కోసం మిల్లుల యాజమానులకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వారు వే బిల్లుపై ఎఫ్‌సీఐ గోదాంలోకి నేరుగా చేర్చుతున్నట్లు తెలిసింది. రీ సైక్లింగ్ పోను మిగిలిన సరకును కాళేశ్వరం మీదుగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌కు ఎగుమతులు చేస్తున్నారు. కరీంనగర్



ఒకటో ఠాణా పోలీసులు పట్టుకున్న వ్యాపారి మహారాష్ట్రకు విక్రయించడానికి సిద్ధం చేసిన బియ్యాన్ని పట్టుకున్న విషయం తెలిసిందే. ఉన్నతాధికారులు కొత్త వారు వచ్చిన సమయంలోనే ఈ దందాపై కొరడా ఝుళిపిస్తున్నారు. కొన్నాళ్లు గడవగానే షరా మాములుగా మారుతుంది. బియ్యం పట్టుకున్న సమయాలను గమనిస్తే ఈ విషయం అర్థమవుతోంది. గతంలో వ్యాపారులను పట్టుకొని ఏకంగా కౌన్సెలింగ్ చేశారు. కొన్ని నెలల తర్వాత మళ్లీ మొదటికొచ్చింది. ఉమ్మడి జిల్లాలో చాలా హోటళ్లు, అల్పాహార తయారీ కేంద్రాల్లో ఈ దొడ్డు బియ్యంతోనే దోశలు చేస్తున్నారు. గతంలో ఈ విషయంపై ఆరోపణలు వచ్చిన సమయంలో ఉన్నతాధికారులు రెండు టిఫిన్ సెంటర్లపై కేసు నమోదు చేశారు. ప్రభుత్వం ప్రజల ఆకలిని తీర్చేందుకు బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నా.. సగం మంది మాత్రమే తింటున్నారు. మిగతా సగం మంది బయట విక్రయిస్తుండడంతో దందాకు ముగింపు పడడంలేదు. ప్రభుత్వమే సన్నబియ్యం ఇస్తే ఈ సమస్య ఉండదు. ఇప్పటికే ప్రభుత్వం వసతిగృహాలు, పాఠశాలలకు సరఫరా చేస్తోంది. గతంలో ప్రభుత్వం సూచనల మేరకు రైతులు సన్న రకాలు పండించినా.. గిట్టుబాటు ధర రాకపోవడంతో మానేశారు. సన్న రకాలకు ప్రత్యేక గ్రేడింగ్ ఇచ్చి ధర పెంచితే రైతులూ సాగుకు ముందుకొస్తారు. రేషన్ బియ్యాన్ని అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. ఇవి నిరంతరం పని చేస్తున్నాయి. సాధ్యమైనంత వరకు తగ్గిస్తున్నాం. ఎవరికైనా సమాచారం తెలిస్తే మాకు ఫిర్యాదు చేయండి.

# వరి పంటపై తెగుళ్ల పంజా




ఎల్లారెడ్డిపేట:రెక్కలు ముక్కలు చేసుకొని సాగు చేసిన పంట వరిపై తెగుళ్లు పంజా విసురుతున్నాయి. మూడు రకాల తెగుళ్లు దాడి చేస్తుండటంతో అన్నదాతలు దిగులు చెందుతున్నారు. వరి పొట్ట దశకు చేరుకున్న ప్రస్తుత తరుణంలో తెగుళ్ల విజృంభణతో కర్షకులు ఆందోళన చెందుతున్నారు. పురుగు మందులు పిచికారీ చేస్తూ ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారు. మెట్ట ప్రాంతమైన జిల్లాలో యాసంగిలో మొత్తం 1,72,465 ఎకరాల్లో అన్ని రకాల పంటలు సాగవగా అత్యధికంగా వరి 1,70,451 ఎకరాల్లో వేశారు. మిగతా పంటలైన మొక్కజొన్న 744 ఎకరాలు, గోధుమ 88, నువ్వు 152, పొద్దుతిరుగుడు 304, శనగ 375 ఎకరాల్లో సాగు చేశారు. 287 ఎకరాల్లో ఇతర పంటలను వేశారు. పంటల సాగు ఆశాజనకంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా తెగుళ్లు పంజా విసురుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి, బోయినపల్లి, తంగళ్లపల్లి, చందుర్తి తదితర మండలాల్లో మొగిపురుగు, బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు, కాండం కుళ్లు తెగులు ఉధృతి కనిపిస్తోంది. ఇబ్బడిముబ్బడిగా పురుగుల మందులు పిచికారీ చేస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు. తెగుళ్ల ఉధృతి తగ్గకపోతే దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపనుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరిలో మొగిపురుగు ప్రభావం తీవ్రంగా ఉన్నట్లు వ్యవసాయశాఖ అధికారులు గుర్తించారు. తల్లిపురుగులు ఆకుల చివరి భాగాల్లో వాలి గుడ్లను పెడుతున్నాయి. పంట ఈనే సమయంలో ఈ పురుగు కాండం లోపలిభాగాన్ని తొలుస్తుండటంతో గింజ పాలుపోసుకోకుండా తెల్లకంకులు ఏర్పడుతున్నాయి. బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులుతో ముదురు ఆకులు పసుపు వర్ణంలోకి మారుతున్నాయి. ఈ తెగులుతో పోషకాల సరఫరా నిలిచిపోయి, మొక్క చనిపోతుంది. ఒక కమతం నుంచి మరో కమతానికి నీటితో, గాలిద్వారా బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు వ్యాపిస్తోంది. ఆకు పచ్చగా ఉండాల్సిన పైరు క్రమంగా ఎండిపోయినట్లుగా కనిపిస్తోంది. వరి ఈనే దశలో ఉన్న ప్రస్తుత తరుణంలో కుళ్లు శిలీంధ్ర తెగులు వ్యాపిస్తుండగా వరి దుబ్బ మొత్తం కుళ్లిపోతుంది. తెల్ల కంకులు ఏర్పడుతున్నాయి. ఈ మూడు రకాల తెగుళ్లు వరిని తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. నాకు ఉన్న 3 ఎకరాల్లో వరిపంట సాగు చేశాను. ప్రస్తుతం పొట్టదశలో ఉండగా తెగుళ్లు సోకుతున్నాయి. పురుగు మందుల కొనుగోలుకు ఇప్పటికే రూ. 10 వేల వరకు ఖర్చు చేశాను. వరి కర్రల్లో ఎదుగుదల లోపించింది. పురుగు మందుల వినియోగంతో పెట్టుబడి ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయి. పొట్ట దశలో ఉన్న వరికి ముందుగానే పురుగు మందులను పిచికారీ చేయడం వల్ల తెగుళ్లను నివారించవచ్చు. మొగిపురుగు నివారణకు కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ పొడి 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు నివారణకు ప్లాంటామైసిన్ 0.5 గ్రాములు, కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు పొడిమందులను రెండింటిని లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. కాండం కుళ్లు నివారణకు టెబుకొనజోల్, ట్రైఫ్లాక్సీస్ట్రోబిన్ మందుల మిశ్రమం 0.5 గ్రాములను లీటరు నీటితో కలిపి స్ప్రే చేయాలి.

# నత్తనడకన చెక్‌డ్యాంల నిర్మాణం



పెద్దపల్లి :మంథని మండలం చిన్నఓదాల వద్ద చెక్‌డ్యాం కోసం పునాది తీసి దిమ్మెలు నిర్మించారు. గత ఏడాది కురిసిన వర్షాలకు ఓవైపు దిమ్మె కొట్టుకుపోయింది. దీన్ని తొలగించి మళ్లీ కొత్తగా నిర్మిస్తున్నారు. పరిసర ప్రాంతాల్లో భూగర్భ జల మట్టం పెంచి రైతులకు సాగునీటి వనరులను అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా వాగులపై చేపట్టిన ఆనకట్టల నిర్మాణం 'ఒక అడుగు ముందుకు.. రెండు అడుగులు వెనక్కి..' అన్న చందంగా మారింది. చెక్‌డ్యాంల నిర్మాణం పనులు ప్రారంభించి రెండేళ్లు గడుస్తున్నా పునాదులకే పరిమితమయ్యాయి. జిల్లాలో మానేరు వాగుపై 16, హుస్సేన్‌మియా వాగుపై 5 కలిపి మొత్తం 21 చెక్‌డ్యాంల నిర్మాణాన్ని రూ.234 కోట్ల వ్యయంతో చేపట్టారు. అయితే చాలా చోట్ల పనులు నాసిరక్మగా జరగడంతో నిర్మాణ దశలోనే కూలిపోయాయి. వరద ఉధృతికి కొట్టుకుపోయాయి. గతేడాది భారీ వర్షాలకు చెక్‌డ్యాంల కరకట్టలు రెండు ముక్కలయ్యాయి. జూన్ చివరి నాటికి చెక్‌డ్యాం నిర్మాణాలు పూర్తి చేయాలన్న ఆదేశాలతో నీటిపారుదల శాఖ అధికారులు పనుల ప్రగతిలో వేగం పెంచారు. ఓదెల మండలంలో మానేరు వాగుపై పొత్కపల్లిలో రూ.17.35 కోట్లతో, ఇందుర్తిలో రూ.19.60 కోట్లతో, కనగర్తిలో రూ.19.22 కోట్లతో నిర్మిస్తున్న చెక్‌డ్యాం పనులు నత్తనడకన సాగుతున్నాయి. కనగర్తి వద్ద చెక్‌డ్యాం గతంలో కూలిపోవడంతో ఆ శిథిలాలను తొలగించి తిరిగి నిర్మిస్తున్నారు. సుల్తానాబాద్ మండలం కదంబాపూర్‌లో రూ.16.91 కోట్లు, గొల్లపల్లిలో రూ.15.91 కోట్లు, నీరుకుళ్లలో రూ.15.92 కోట్లు, మంచెరామిలో రూ.14.72 కోట్లు, గట్టెపల్లిలో రూ.16 కోట్లతో చేపట్టిన చెక్‌డ్యాం పనులు కూడా అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. మంథని మండలం చిన్నఓదాల, అడవిసోమన్‌పల్లి గ్రామాల్లో రూ.29.32 కోట్లతో ఒకే గుత్తేదారు రెండు చోట్ల పనులు చేపట్టారు. మంథని బొక్కలవాగు ప్రాంతంలో రూ.45.6 లక్షలు, గోపాల్‌పూర్‌లో రూ.14.78 కోట్ల పనులకు వరద నీటి అటంకం ఏర్పడింది. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్‌లో రూ.14.66 కోట్లు, ఖమ్మంపల్లిలో రూ.38.18 కోట్లతో చేపట్టిన పనులు కూడా పునాది దశకే పరిమితమయ్యాయి. రెండు చోట్ల ఇసుక తవ్వకాల పనులు ప్రారంభించారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలో హుస్సేన్‌మియా వాగుపై అయిదు చోట్ల చెక్‌డ్యాం నిర్మాణాలు చేపట్టగా మడిపల్లి, పెగడపల్లి, కాల్వశ్రీరాంపూర్‌ల వద్ద పనులు పూర్తయ్యాయి. గతేడాది వర్షాలకు అవి కొట్టుకుపోయాయి. వాగులో ఉన్న ఇసుక, వరద కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. జిల్లాలో మానేరు, హుస్సేన్‌మియా వాగులపై చేపట్టిన చెక్‌డ్యాం నిర్మాణాల్లో సాంకేతిక లోపాలు బహిర్గతమయ్యాయి. వరద ఉధృతి అంచనా వేయడంలో ఇంజినీరింగ్ అధికారులు విఫలమయ్యారు. భారీ వర్షాలకు లక్ష క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంటుందని డిజైన్ చేశారు. గతేడాది జులైలో అతి భారీ వర్షాలకు అంచనాలకు మించి 1.80 లక్షల క్యూసెక్కుల ప్రవాహం పోటెత్తడంతో నిర్మాణాలు కొట్టుకుపోయాయి. దీంతో రీడిజైన్ చేసి సాంకేతిక సమస్యలను అధిగమిస్తున్నారు.

# అనుబంధ కాలువ నీరు అందేదెన్నడు?



పెద్దపల్లి:ఎస్సారెస్పీ కాలువ చివరి భూములకు నీరందించాలన్న ఉదాత్త ఆశయంతో చేపట్టినట్లు ప్రచారం చేసిన వరద కాలువ నీరు జిల్లా ఆయకట్టుకు చేరడం లేదు. ఓవైపు కరెంటు కోతలు, మరోవైపు వారబందీ పద్ధతిలో కాలువ నీటిని విడుదల చేస్తుండటంతో యాసంగిలో చివరి గ్రామాలకు నీరందడం లేదు. దీంతో జిల్లాలో ఫిబ్రవరి నెలాఖరు నుంచే కాలువ నీటి కోసం కాపలా కాయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పెద్దపల్లి, సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్, ముత్తారం, ఓదెల మండలాల్లో ఈ పరిస్థితి నెలకొనడంతో లింక్ కెనాల్(అనుబంధ కాలువ) ఆవశ్యకత మరోసారి తెరపైకి వచ్చింది. జిల్లాలోని ఎస్సారెస్పీ కాలువ చివరి భూములకు నీటిని అందించేందుకు గతంలో అనేక పథకాలకు ప్రణాళికలు రూపొందించారు. వెల్గటూర్ మండలంలోని బండలవాగు ప్రాజెక్టు మొదలు ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాజెక్టు వరకు పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లోని చివరి భూములకు నీరందించాలనే లక్ష్యంతోనే అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు. ఇవి కార్యరూపం దాల్చకుండానే వరద కాలువ నీటిని గ్రావిటీ ద్వారా కాకతీయ కాలువలోకి మళ్లించే లింక్ కాలువ నిర్మాణం తెరపైకి వచ్చింది. తక్కువ వ్యయం, అధిక ప్రయోజనం కలిగినది కావడంతో ప్రభుత్వం కూడా ఈ కాలువ నిర్మాణానికే ప్రాధాన్యం ఇచ్చింది. గంగాధర మండలం ర్యాలపల్లి నుంచి మల్యాల మండలం తాటిపల్లి వరకు 3.25 కిలోమీటర్ల పొడవైన లింక్ కాలువ నిర్మాణాన్ని కేవలం రూ.26 కోట్లతో పూర్తి చేశారు. తాటిపల్లి సమీపంలోని 98వ కిలోమీటరు రాయి వద్ద కాకతీయ ప్రధాన కాలువలోకి లింక్ కెనాల్ కలుస్తుంది. ఈ నీటిని దిగువ ప్రాంతంలోని డి-83, డి-86లకు ఇవ్వాల్సి ఉంది. అయితే లింక్ కెనాల్ నీటిని ఎటువైపు మళ్లించాలి? జిల్లా అవసరాలకు ఏ మేరకు కేటాయించాలన్న విషయమై స్పష్టమైన ఆదేశాలు లేకపోవడంతో కాలువ నిర్మాణం పూర్తయినా నీటి విడుదల జరగడం లేదు. 3 వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యం కలిగిన లింక్ కెనాల్ నీటిని జిల్లా అవసరాలకు కేటాయిస్తే ప్రస్తుతం అనుసరిస్తున్న వారబందీ విధానాన్ని తొలగించి, ఆయకట్టుకు సమృద్ధిగా నీటి విడుదలకు అవకాశముంది. కాకతీయ కాలువకు సంబంధించిన పంపిణీ కాలువల్లో డి-83, డి-86 కాలువలే పొడవైనవి, ఎక్కువ ఆయకట్టు కలిగినవి కావడంతో ఈ రెండు కాలువల కింద 1.87 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. గతేడాది నీటి లభ్యత అధికంగా ఉండటంతో ఈ యాసంగిలో రైతులు అధిక విస్తీర్ణంలో వరి సాగు చేశారు. కాలువ నీటితో పాటు 1,185 చెరువులు, కుంటల కింద పంటలు సాగు చేశారు.

# ప్రసాదాల కౌంటర్‌లో వినూత్న మార్పు


భద్రాచలం:భద్రాచలం రామాలయంలోని ప్రసాదాల కౌంటర్‌లో అనూహ్యమైన మార్పు చోటుచేసుకుంది. ఈ విభాగంలో తరచూ వివాదాలు తలెత్తడంతో పొరపాట్లకు ఆస్కారంలేని విధంగా ఈవో రమాదేవి తనదైన శైలి మార్పును చాటుతున్నారు. ప్రత్యేక ట్రేలను తెప్పించడంతో లెక్కల్లో పారదర్శకతకు మార్గం ఏర్పడింది. తయారీ విభాగం నుంచి కౌంటర్ వరకు లడ్డూలను పంపించే విధానంలో కీలక పరిణామం తీసుకోవడంతో సిబ్బంది సంతోషంగా ఉన్నారు. 100 గ్రాముల లడ్డూ ధర రూ.25. 200 గ్రాముల పులిహోర రుసుము రూ.15. 150 గ్రాముల చక్కర పొంగలి ధర రూ.15. 400 గ్రాముల కల్యాణ లడ్డూ ధర రూ.100. వీటిని తయారీ విభాగం నుంచి ప్లాస్టిక్ ట్రే ద్వారా విక్రయ విభాగానికి చేర్చుతుంటారు. ఇందులో రూ.25 లడ్డూల విషయంలో పలు సార్లు లెక్కల్లో తేడాలు వచ్చాయి. ప్రతి ట్రేకు 200 లడ్డూలు ఉంటాయి. రద్దీ సమయంలో ట్రేలను మాత్రమే పరిగణలోకి తీసుకుని ఇందులో ఉన్న ప్రసాదం లెక్కలను పట్టించుకోరు. తయారీ వద్ద కావాలనిగానీ పొరపాటునగానీ తక్కువ లడ్డూలు ఉంచితే ఆ మొత్తాన్ని కౌంటర్‌లోని ఉద్యోగి భరించాల్సిందే. ఇలా పలుసార్లు చోటుచేసుకుంది. కొంత మంది సిబ్బంది క్రమశిక్షణ చర్యల్లో భాగంగా రూ.లక్షల్లో చెల్లించారు. ఇంకొంత మంది ఇందులో విధులు నిర్వహించడం అంటే భయపడి గైర్హాజరు అవుతున్నారు. దీన్ని పరిష్కరించాలని అనుకుంటున్నప్పటికీ కార్యరూపం దాల్చలేదు. ప్రత్యేక ప్లాస్టిక్ ట్రేలను తెప్పించారు. ఇందులో నిలువుగా



10 వరుసలు, అడ్డంగా 6 వరుసల్లో లడ్డూలను ఉంచుతున్నారు. ఇలా ప్రతి దానిలో 60 పడుతున్నాయి. ఇందులో ఒక్కటి తగ్గినా పెరిగినా చూడగానే కనిపిస్తుంది. రద్దీ ఉన్నప్పటికీ లడ్డూలను లెక్క పెట్టకుండా నేరుగా ట్రేలను లెక్కించి తయారీ విభాగం నుంచి కౌంటర్లకు చేర్చవచ్చు. ఇంతకుముందు కవర్‌లో వేసిన తర్వాతనే కౌంటర్‌కు వచ్చేవి. ఇప్పుడు కవర్ లేకుండా లడ్డూలను నేరుగా పంపించడంతో వాటి తాజాదనంపై విక్రయించే సిబ్బందికి అవగాహన వస్తుంది. దెబ్బతింటే ఈ సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నారు. కవర్‌లో ఉంటే ఏది ముందు తయారు చేసిందో గుర్తించడం కష్టంగా ఉండేది. ఇప్పుడు లడ్డూల నాణ్యతను గుర్తించి ముందు తయారు చేసిన వాటిని ముందుగా విక్రయిస్తున్నారు. తర్వాత చేసిన వాటిని వరస క్రమంలో అమ్ముతున్నారు. నాణ్యతపై పర్యవేక్షణ పెంచాలని ఈవో ఆదేశించారు.

# పెరగనున్న ట్రేడ్ లైసెన్స్ రుసుం!

కోస్గి: పురపాలిక సంఘాలు ఆదాయం పెంచుకునేందుకు కసరత్తు చేస్తున్నాయి. పట్టణాల్లో ట్రేడ్‌లైసెన్స్‌లు, రుసుం పెంచడం వల్ల ఆదాయం మరింత వృద్ధి చేసుకోవాలని అధికారులు భావిస్తున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి ఈవిధానం అమలు కానుంది. రుసుం ఎంత మేరకు పెంచాలో పురపాలకశాఖ కసరత్తు చేసినా, అధికారికంగా ప్రకటించలేదు. ఇప్పటికే రూ.వెయ్యి హరితపన్ను పేరుతో అదనంగా వసూలు చేస్తున్నారు. మరోవైపు ట్రేడ్‌లైసెన్స్ రుసుంలు పెంచాలని రాష్ట్ర పురపాలకశాఖ ఆదేశాలు ఇవ్వడంతో వ్యాపారులపై భారం పడనుంది. వివిధ కేటగిరీలకు వేర్వేరుగా ధరలు నిర్ణయించనున్నారు. మూడు కేటగిరీలు : పట్టణాల్లో ట్రేడ్‌లైసెన్స్‌లను మూడు కేటగిరీలుగా విభజించనున్నారు. జిల్లాలో మూడు పురపాలికల్లో 1330 దుకాణాలకు ట్రేడ్‌లైసెన్స్‌లు ఉన్నాయి. 2017లో వచ్చిన జీవో నం.5 ప్రకారం కొలతలు లేకుండా వ్యాపారాన్ని బట్టి రుసుం వసూలు చేసేవారు. వ్యాపారాన్ని బట్టి రూ.వెయ్యి



నుంచి రూ.15వేల వరకు తీసుకునేవారు. ఇక నుంచి కొలతలు తీసుకొని పన్నులు విధించడంతో అన్ని పురపాలికల్లో అదనంగా ఆదాయం సమకూరనుందని పురపాలిక రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు.

# కంటి పరీక్షలు సరే.. శస్త్రచికిత్సలెక్కడ?

గద్వాల: కంటి వెలుగు పథకం రెండో దశ జిల్లాలో ముమ్మరంగా సాగుతోంది. 18 ఏళ్లుపైబడిన వారు ఈ కేంద్రాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. ఉదయం 9 గంటల నుంచి నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా గ్రామాల్లో శిబిరాలు కొనసాగుతున్నాయి. కంటి పరీక్షలకు వచ్చే బాధితులకు
రీడింగ్ అద్దాలు మాత్రమే ఇచ్చి పంపుతున్నారు. దగ్గర, దూరం చూపు లోపాలున్న బాధితులకు ఆర్డర్ పెట్టి వచ్చిన తర్వాత అద్దాలు పంపిణీ చేయనున్నట్లు వైద్యాధికారులు చెబుతున్నారు. కంటి శస్త్రచికిత్సలు అవసరం ఉన్న వారి వివరాలు మాత్రం వైద్య బృందాలు బయటకు వెల్లడించటం లేదు. కంటి వెలుగు శిబిరాల్లో పరీక్షలు చేయించుకున్న వారిలో కొంత మంది శస్త్రచికిత్స అవసరం కాగా ఈ మేరకు వైద్యాధికారులు చెబుతున్నారు. అయితే వీరు ప్రైవేటుగా సొంత ఖర్చుతో చేయించుకోవాలా లేక ప్రభుత్వమే ఖర్చు భరించి వివిధ కంటి వైద్యాసుపత్రుల్లో శస్త్రచికిత్సలు చేయిస్తుందా అన్నదానిపై స్పష్టత లేని పరిస్థితి. పరీక్షల చేయించుకున్న వారిలో అవసరం ఉన్న వారికి వెంటనే రీడింగ్ అద్దాలు ఇచ్చి పంపుతుండగా దగ్గర,
దూరం అద్దాలు అవసరం ఉన్నవారికి 15 రోజుల్లో ఇచ్చే ఏర్పాట్లు చేస్తున్నారు. కానీ నెల గడుస్తున్నా ఇంకా అందని వారు ఉన్నారు. గ్రామంలో శిబిరం పూర్తయినా వైద్య సిబ్బంది ఇంటికి వెళ్లి అద్దాలు అందజేయాలని అధికారులు పేర్కొన్నారు. శస్త్ర చికిత్సలు అవసరం ఉన్నవారి పూర్తి వివరాలు నమోదు చేసి ఆన్‌లైన్‌లో ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది.